**S. దానియేల్ సంపత్ కుమార్**
**డోర్ నెం: 147, తిరునిలై కాలని,**
**విచూర్ పోస్ట్, చెన్నై-600103**




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**
*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260

**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

# చిదుక కొట్టబడిన సర్పము

## (Bruised Serpent)

జూన్ 11,1961

జెఫర్సన్‌విల్, అమెరికా

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# చిదుక కొట్టబడిన సర్పము

## (Bruised Serpent)

**జూన్ 11,1961**

**జెఫర్సన్‌విల్, అమెరికా**

1. నెవిల్ సోదరుడా, వందనములు. నా సోదరుడా, ప్రభువు నిన్ను దీవించును.

2. స్నేహితులారా, శుభోదయము. ఈ ఉదయమున చాలా సంతోషముగా యున్నది. ఇది మహా భాగ్యము. ఆలయము నొద్దకు తిరిగి వచ్చుట ఎంతో గొప్ప సంగతియని చెప్పుదును. ప్రభువు యొక్క వాక్యముతో సహవాసము చేసి, ఉదయము ఆరాధించుట కొరకు ఈ సమయమును ఏర్పాటు చేసి యున్నాము. ఒకసారి ఒకరు ఇట్లు పలికిరి, "యెహోవా మందిరమునకు వెళ్ళు వారు నాతో చెప్పినపుడు సంతోషించితిని." నా మంచి ప్రశస్త స్నేహితునితో, అనగా నెవిల్ సోదరునితో తిరిగి కలిసికొనుట నాకు బాగున్నది.

3. కొద్దిగా చల్లదనము లేదు. లేదా ఆ వెనుక కొద్ది వేడిగా యున్నది. మీరు మీ చేతులలో విసన కర్రలుపయోగించుట నాకు కనబడుచున్నది.

మోటారు ఉపయోగించినచో మనకు పంఖాలు తిరుగును. మీరు విసరుకొన వచ్చును. ఇంకా కొన్ని విసన కర్రలిచ్చటున్నవని తలంచుచున్నాను. కొందరు తమ పాటల పుస్తకముల నుపయోగించు చున్నారు. భవిష్యత్తులో వేడిగా నుండు దినములలో ఆరాధనలనెట్లు పెట్టవలెనా అని తలంచుచున్నాము. ఆ విషయములనాలోచించియే ఈ రోజు ఇక్కడికి వచ్చియున్నాము. ప్రభువైన యేసు క్రీస్తు యొక్క రక్తము మాత్రమే మనకు సరయిన ఆశ్రయము.

4. సంఘము యొక్క మంచి నివేదికను విని నాకు చాలా సంతోషము కలిగినది. అదెట్లు వర్ధిల్లుచున్నదో, ప్రభువుతో ఎట్లు నడచుచున్నదో, ప్రభువు ఆత్మీయ వరములను మీకెట్లు అనుగ్రహించుచున్నాడో వినుచున్నాను. మీ యదార్థ హృదయములను బట్టి నిశ్చయముగా దేవునికి వందనములు చెల్లించుచున్నాను. ఆయన అట్టివారితోనే మాట్లాడును. సూటిగా నున్న ఇరుకు త్రోవలో ఆయన మిమ్మును తీసికొని వెళ్ళునని నేను నమ్ముచున్నాను. మీరు దాని నుండి కుడికి గాని, ఎడమకు గాని తొలగరాదు.

5. సహోదరుడు కాల్విన్ మరియు అతని కుమార్తెకు నేను వందనములు చెల్లించుచున్నాను. పరలోకములో కన్నీరు లేదు అను పాటను ఇక్కడ వారు కొద్ది క్షణముల క్రితం పాడి యున్నారు. అది చక్కని పాట. దానిని నిశ్చయంగా నేను అభినందించుచున్నాను.

6. సహోదరుడు నెవిల్ మరియు నేను అతనిని, అనగా కాల్విన్ సోదరుని చాలా సంవత్సరముల క్రితమే ఎరుగుదుము. పరిచయమున్నది. ఈ పాత సువార్త గీతములను అతడు పాడుచుండును. పిల్లలను ప్రభువు యొక్క మార్గములో పెంచు చున్నాడు. అది నా హృదయమును ఎంతో తెప్పరిల్ల చేయుచున్నది. ఇంకా దేవునిని ప్రేమించు వారు, ఆయన కొరకు పనిచేయు వారు ఉన్నారని తెలిసికొనినపుడు నాకు ఎంతో ఆనందము కలుగుచున్నది. కృతజ్ఞతలు దేవునికి చెల్లించుచున్నాము.

7. నేను వెళ్ళినప్పటి నుండి ఇప్పటికి చాలామంది విశ్వాసము లోనికి బాప్తిస్మము పొందియున్నారని నేను విన్నాను. అందును గూర్చి ఎంతో సంతోషించు



చున్నాను. వారిని క్షమించుము. వారి వ్యాధిని స్వస్థపరచి వారి శరీరములను బాగు చేయుము. ఈ కూటము మీద, ఈ జనుల మీద ఇపుడు అభిషేకమున్నది. తండ్రీ, నీ కార్యమును చేయుము. ఆ గొప్ప పరలోకపు దేవుడు వీరిని అభిషేకించి దైవ సన్నిధిలో ప్రతి ఒక్కరిని దీవించునట్లు కృప చూపుము. "మా హృదయములు మనలో మండుచుండలేదా?" అని చెప్పుకొనుచూ ఇక్కడ నుండి వెళ్ళ కలుగునట్లు ఈ ఉదయము కృప చూపుము. ప్రభూ దయచేయుము.

182. ఇపుడు నేను అలసిపోయాను. బలహీనుడనై నా స్వరము పోయినది. దేవా, నీ స్వంత బలము కొరకు ఇపుడు నేను ప్రార్థించుచున్నాను. నీవు నాకు సహాయము చేయవా? నీవు నన్ను బలపరచవా? ప్రభువా, ఆ చిన్న గాయమును బాగు చేయుము. దేవుని యొక్క పరిశుద్ధ నూనె దానిని తాకునట్లు చేయుము. ప్రభువా, ఈ గాయమునే గాక ప్రతి వారి గాయమును తాకుము. ప్రభువా, నీ ఘనత, నీ మహిమ నిమిత్తము మేము జీవించగోరుచున్నాము. దయచేయుము. రోగులను, శ్రమపడుచున్నవారిని బాగు చేయుము. ప్రభువా, నీవే మహిమ పొందుము. ఎంతో కాలము ఈ కూటములు ఇక ఉండవనియు అవి గత అనుభవములుగా మిగిలిపోవుననియు మేము గ్రహించుచున్నాము.

183. తండ్రీ, ఇపుడు దీవించుము. యేసు క్రీస్తు నామము ద్వారా అందరం కలిసి ప్రార్థించుచున్నాము.

184. తండ్రీ, ఈ ఉదయమున ప్రభువైన యేసు నామములో బాప్తిస్మము పొందబోవు వారి గూర్చి ప్రార్థించుచున్నాము. వారికి పరిశుద్ధాత్మ బాప్తిస్మమును దయచేయుము. గొప్ప మహిమ మరియు ఘనత ఇమ్ము. తండ్రీ, దయచేయుము. ఇపుడు సమస్తమును నీకే సమర్పించుచున్నాము.

185. తండ్రీ, దానంతటితో పాటు నన్ను నేను అప్పగించుకొనుచున్నాను. ప్రభువా, నన్ను మరువకుము. ఇపుడు నాకు సహాయము చేయుము. యేసు నామములో ప్రార్థించుచున్నాము. ఆమేన్.

★ ★ ★

ఆయనను దీవించుమని, ఆయన యొక్క మధురమగు భార్యను, పిల్లలను దీవించు మనియు ప్రార్థించుచున్నాను.

177. ఈ స్త్రీలు మరియు పెద్దలు, ఈ సంఘమునకు వచ్చు ప్రతి ఒక్కరిని దీవించుమని ప్రార్థించుచున్నాను. మేము మా కొరకే కాదు గాని, నీ నామములో ప్రార్థించు ప్రతి ఒక్కరి కొరకును ప్రార్థించుచున్నాను. దేశములో యున్న ప్రతి స్నేహితుని కొరకును ప్రార్థించుచున్నాను. వారందరూ ఇచ్చటికి వచ్చుటకు సిద్ధముగా యున్నారు. తండ్రీ, దీనిని బట్టి నీకు నేను వందనములు చెల్లించుచున్నాను.

178. యేసు రాకను త్వర పెట్టుమని నేను ప్రార్థించుచున్నాను. రాత్రి గాని, పగలు గాని లేని రోజున మేమందరము కూడుకొనునట్లు కృపచూపుము. అపుడు కాలమునకు అవధులుండవు. నిత్యత్వములో మేమందరమును నిరంతరము నిలచి యుందుము. ప్రభువా, దానిని దయచేయుము.

179. ప్రభువా, నిన్ను రక్షకునిగా ఎరుగని వారు ఈ ఉదయమున ఇచ్చట ఎవరైనా యున్నచో ఏడు ముద్రల మర్మముగల గ్రంథమును చేతిలో పట్టుకొనియున్న గొర్రెపిల్లను వారు ఎరుగునట్లు చేయుము. దేవా, మేమందరము నిన్ను ఎరుగునట్లు చేయుము. భవిష్యత్తులో మేము ఈ ముద్రలు విప్పబడుటను చూచెదము. దానిని గూర్చి దేవుడేమి చెప్పుచున్నాడో చూచెదము. దేవుని మహిమార్థమై ఆయన కుమారుడగు యేసు క్రీస్తు నామము ద్వారా అడుగుచున్నాము.

మన శిరములు వంచుదము :

180. "బ్రెన్‌హాం సోదరుడా, ప్రార్థించుచుండగా నన్ను గుర్తు చేసుకొనుము. నా కొరకు ప్రార్థించుము" అని చెప్పువారెవరైనా యున్నారా? దేవుడు నిన్ను దీవించును. దేవుడు నిన్ను దీవించును. దేవుడు నిన్ను, నిన్ను, నిన్ను దీవించును. దేవుడు నీకు మేలు చేయును. దాదాపు రెండు డజనుల చేతులు, అంతకన్న ఎక్కువ పైకి లేచినవి.

181. ఓ ప్రభువా, నీవు వారి చేతులను చూచియున్నావు. వారి కోరికను నీవెరుగుదువు. వారి హృదయములో ఉన్నది నీకే తెలియును గాని నాకు తెలియదు. ప్రభువా, నీ మంచితనమును, నీ కృపను వారికి బయలుపరచుమని ప్రార్థించు



చున్నాను. నా మంచి స్నేహితుడగు ఎల్మర్ గాబ్ హార్టును నేను వెనుక చూచు చున్నాను. అతడు ఈ మధ్యనే విశ్వాసము లోనికి బాప్తిస్మము పొందియున్నాడని నాకు అర్థమయినది. నిశ్చయంగా దానిని బట్టి వందనములు చెల్లించుచున్నాను. కెంటాకీలో వేటాడు మా జత వారందరూ దేవుని యొద్దకు వచ్చుట ప్రారంభమైనదని నాకనిపించుచున్నది. ఇది నిజము కాదా?

8. అతడచ్చటికి వెళ్ళిన సంగతులు నాకు ఇంకా గుర్తున్నవి. (వెనుక గదిలో రాడ్నీ వినుచున్నాడని నాకు తెలియును. ఇంకా అతడు వెనుకనే యుంటే వినును. నా ముందరే చార్లీ యున్నాడు) మా అందరికిని ఉడుతలంటే ఇష్టము. వారికి దొరికిన యెడల కొద్దిగా ఎక్కువగానే వాటిని తీసికొని వెళ్ళవలెనని కోరుదురు. కాని వారి కిష్టము లేని దానిని గూర్చి నేను మాట్లాడగోరుచున్నాను. మొత్తం ఆ గుంపు వారందరూ మార్పు పొందిన తరువాత మేము మరియొక ప్రాంతమునకు కదిలిపోయి అక్కడ పని చేయుదుమని ఊహించుచున్నాను. అది బాగుండును.

9. నేను కొన్నిసార్లు సేవకునిగా మీరు నడిచిన త్రోవలను చూచు చుందును. ఆ క్రియలను చూచి ఆశ్చర్యపడుచుందును. మీరు విత్తనములను చల్లుచున్నారు.

10. మీలో చాలామందికి అమెరికాలోని జానీ యాపిల్ సీడ్ తెలియును. అలాంటి పనిలో నిపుణుడగు వ్యక్తి స్వీడన్ దేశములో కూడా యున్నాడు. అతడు పూల విత్తములను చల్లెను. ఆ కారణము చేతనే ఇపుడు స్వీడన్‌లో అంత అందమగు పూలున్నవని అందురు. ఎందుకనగా ప్రతి స్థలములోను పూల విత్తనములు చల్లబడి యున్నవి. విత్తనములు ఏ స్థలములో పెరుగునని వారెరుగుదురో ఆ ప్రతి స్థల మందును చల్లిరి. అతనికి పూలంటే ఇష్టము గనుక అతడు ప్రతిచోటను ఆ విత్తమును చల్లెను. అతడు గతించిపోయెను గాని అతని పూలు ఇంకనూ సజీవముగా యున్నవి.

మన వెనుకన ఎడబాటులున్నవి
కాలమను ఇసుకపైన పాద ముద్రలున్నవి
బహుశా ఆ పాద ముద్రలు మరొకరివి కావచ్చును

జీవితపు ప్రవాహము మీద పయనించారు
ఓడ బ్రద్దలై ఒంటరిగా నిలచిన సోదరుడా,
వీటిని చూచి నిబ్బరము తెచ్చుకొనుము.

11. మనము చేసిన కార్యముల వలన ఇతరులు లాభము పొందుటను చూడగోరుదుము. అది మనందరికిని ఇష్టము.

12. నేను కొన్ని రోజుల క్రితం కూర్చొని ఈ పట్టణము లోని నా స్నేహితుడగు డాక్టర్ సామ్ అడైర్‌తో ముచ్చటించుచున్నాను. ''బిల్, నీవెట్లున్నావు?'' అనడిగాడు.

13. ''చాలా బాగున్నాను డాక్టర్'' అన్నాను. ''మరి నీవెట్లున్నావ్?'' అనడిగాను.

14. ''ఓ! చాలామంది రోగులు వచ్చుచున్నారు. ఈ మధ్యాహ్నము పదిహేను మందికి పరిక్ష చేశాను'' అన్నాడు.

15. ''పరీక్షలు చేసి వారికి ఏదీ లేదని చెప్పితే చాలు. వారు బాగుందురు.'' అన్నాను. మేము మా బాల్యపు సంగతులు గుర్తు చేసికొన్నాము. మా ఇద్దరికిని ఏబది సంవత్సరములు వచ్చి యున్నవి. ఇంక నేనెంత కాలముందునో నాకు తెలియదు డాక్టర్ అన్నాను.

''అది నిజమే బిల్'' అన్నాడు.

16. ''కాని ఇన్ని సంవత్సరములు. అనగా ముప్పది ఒక్క సంవత్సరములు సేవ చేశాను. ఆయన వచ్చు ఘడియ కొరకు నేను నా హృదయమును సిద్ధపరచుకొని యున్నాను. కాబట్టి ఆయన ఎప్పుడు వచ్చినా పరవాలేదు'' అన్నాను.

17. ''అది నిజము'' అన్నాడు.

''ఇతరుల కొరకు జీవించుటయే నాకు మహదానందము'' అని నేనన్నాను.

''అదే నిజమయిన జీవితము. అపుడే జీవితము సార్థకమగును. నీ కొరకు నీవు ఏదో సాధించినపుడు కాదు. నీవు ఇతరుల కొరకు ఏదయినా చేసినపుడే జీవితము సార్థకమగును'' అని అతడు పలికెను.



ప్రార్థించుదము :

173. ఓ యుగముల బండా, ఒక ఆలయములో ఉండుటను బట్టి మేమెంతో సంతోషించుచున్నాము. మేము బండ మీద ఆనుకొని యున్నాము. ఆ బండ కాగితము కంటెను తేలికగా యున్నదని చెప్పెను. ఆ బండ నెమ్మదిగా కదలు చుండగా ఆ చక్కని గంటలు మ్రోగుచుండెను. ఓ యుగముల బండా! నీ కృపలో మమ్మును దాయుము. మార్గములో మమ్ము మోసికొని పొమ్ము. మా జీవన గమనములో మా హృదయములు నిండు ఆనందముతోను, స్తుతులతోను నింపబడు నట్లు కృప చూపుము. మార్గమంతటిలోను ఆ విధంగా ఉండునట్లు సహాయము చేయుము.

174. వాక్యము ద్వారా పరిశుద్ధాత్మ ఈ ఉదయమున మమ్ము దర్శించినందుకు నీకు వందనములు చెల్లించుచున్నాము. అది వచ్చి వాక్యమును నిజముగా మార్చి యున్నది. మా యొక్క లోటు పాట్లను క్షమించుము. మేము చేసిన, చెప్పిన తప్పులను క్షమించుము. తండ్రియగు దేవా, మేము మంచి క్రైస్తవులముగా ఉండునట్లు సహాయము చేయుము. నీ కృప మా మీద నిలచి యుండవలెనని ప్రార్థించు చున్నాను.

175. ప్రభువా, అది నీ చిత్తమైన యెడల మేము త్వరలోనే ఈ స్థలమునకు తిరిగి వచ్చి మిగిలిన అధ్యాయములను అధ్యయనము చేసి ఏడు ముద్రలను గూర్చి చెప్పుకొనగలుగునట్లు కృప చూపుము. ప్రభువా, ఆ సమయము కొరకు మేము ఎదురు చూచుచున్నాము. ఆలాగు మమ్మును చేయనిమ్ము. తండ్రీ, దానిని మాకు అనుగ్రహించుమని ఈ చిన్న సంఘమగు మేము ప్రార్థించుచున్నాము. దేవుని యొక్క గొప్ప సంగతులను మేము అర్థము చేసికొనగలుగునట్లు చేయుము. ప్రభువా, ఇందుకు మాకు అర్హత లేదు. కాని మా హృదయములు ఆకలిగొనుచున్నవి. దాని కొరకు కనిపెట్టుకొని యున్నవి. దానిని నీవు దయచేయుమని ప్రార్థించుచున్నాము.

176. మాకు నమ్మకమగు దేవునిచే పంపబడిన సంఘకాపరియగు నెవిల్ సోదరుని కొరకు ప్రభువా మేము ప్రార్థించుచున్నాము. నీవాయనకు సహాయము చేసి

అందుకే కొందరు దానిని నిరాకరించుచున్నారు. మనము విశ్వాసమును సాధకము చేయవలసి యున్నాము. ఇపుడు దానిని మీరు అర్థము చేసికొన్నారా? మీరు ఇవతలి వైపునకు రావలెను. చూచారా? ముందు నీవు చెడ్డ వ్యక్తివైనపుడు ఆ తరువాత మంచి వ్యక్తినయితినని చెప్పగలవు? చూచారా? అబద్ధమున్నపుడే సత్యమనగా ఏమిటో తెలియును. అంతా సత్యమే అయితే ఇది ఎట్లు అర్థమగును? మామూలు గానే యుండును. చూచారా? విశ్వాసము, సత్యము అనునవి నిజమైనవి మరియు గొప్పవి.

169. మనము అనుకూల, ప్రతికూల పరిస్థితులు రెండింటినీ ఎదుర్కొన వలసి యుండును. అది ఆ విధముగా కొనసాగుచుండును. చెడ్డ దినములు నీకు ఎదురయినపుడే మంచి రోజులనగా ఏమిటో అర్థమగును. మంచి ఆరోగ్యమనగా ఏమిటో నీవు తెలిసికొనవలెనన్నచో నీకు కొద్దిగా వ్యాధి అనగా ఏమిటో ఎరిగి యుండ వలెను. చూచారా? నీవు లోయలలోబడి వెళ్ళినపుడే పర్వతపు శిఖరముపైన ఉండుట అనగా ఏమిటో అర్థమగును. ఆరోగ్యము, సంతోషము అనునవి దేవుని నుండియే కలుగును. దేవుడిచ్చు సంతోషమునకు అంతము లేదు. కాని అంత వరకు మనము అనుకూల, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనవలసి యుండును.

170. దానిని అర్థము చేసికొనిన వారందరూ "ఆమేన్" చెప్పండి. [జనులు "ఆమేన్" అని చెప్పిరి – సంపా॥]

171. ఈ బాలిక తాను వెళ్ళిన ప్రతి చోటను దేవుని కనుగొనుటకు ప్రయత్నించినది. ఆమె ఆలయములను దర్శించినది. ఎన్నో సంఘములకు వెళ్ళినది. కాని దేవుని కనుగొనలేదు. ఒక రోజున ఆమె దారిన వెళ్ళుచుండగా ఒక ముసలి వాడు ఎదురయ్యెను. అతని వీపు మీద ఒక పెద్ద ఆలయమున్నంతగా ఉన్నది. అతడు దారిన పోవుచుండెను. ఆమె అతనిని చూచి ఇట్లనెను, " నీ వెనుక అంత మూట, బరువు ఉన్నది గదా? అది నిన్ను అణగద్రొక్కును."

172. "అది నన్ను అణచజాలదు. ఎందుకనగా అది నిర్మించబడిన పునాదిని నేనే" అన్నాడు ఆయనే.



18. చూడండి. మీరు నిజంగా ఆలాగు జీవించ వలెను. ఆ విధంగా ఎన్నడూ చేయని వారు మన మధ్య ఎవరైనా జీవించుచున్న యెడల, ఇతరుల కొరకు జీవించుటకు ప్రయత్నించండి. ఒకసారి ప్రయత్నించండి. మీ జీవితములో ఎంత ఆనందము కలుగునో చూడండి. నీవు ఇతరుల కొరకు జీవించగల అవకాశముండియూ జీవించని యెడల నీ జీవితము వలన ఇతరులకు ఏమీ ప్రయోజనముండదు. ఐశ్వర్యము కన్న అది గొప్ప దీవెనయని గ్రహించెదవు. నీ ఆలోచనకు అది అందదు. ఇతరుల జీవిత భారములను నీవు పంచుకొనవలెను. జీవితమే ఒక భాగము. నీవు వారి భారమును తేలిక చేయగలవు. ఒక్కసారి దానిని నీవు ప్రయత్నించితేనే గాని అందులో ఉన్న ఆనందమును ఎరుగవు. మరొకరి కొరకు ఏదయినా చేయుము.

19. ప్రభువు కొరకు ముప్పది ఒక్క సంవత్సరములు నేను పని చేశాను. (త్వరలోనే ముగియును) ప్రతి మనిషియు తన చివరి పనిని గూర్చి, చివరి ఘడియ గూర్చి తలంచును. గత మార్గమును ఒకసారి తిరిగి చూచును. ఏమి నెరవేర్చెనో చూచును. చేసిన దానిని గూర్చి తలంచును. "నీవేమైనా చేశావా?" నేను ఇపుడు మీతో చెప్పిన ప్రకారము ఇతరుల కొరకు నీవు చేసినదే లెక్కలోనికి వచ్చును.

20. నేను నా మార్గాంతమునకు వచ్చినపుడు ఎట్లుండునో అని తలంచు చుందును. ఆ సమయము ఎపుడో మనకు తెలియదు. మనమెవరమును ఎరుగము. కాబట్టి నేను జీవితములో దాటి వచ్చిన త్రోవ వైపు ఒక్కసారి వెనుకకు తిరిగి చూచుచున్నాను. ఎన్నో విధములగు కొండలు, ముండ్ల పొదలు, రాళ్ళు, కరకు స్థలములు, మెత్తని మైదానములు దాటి వచ్చాను. ఆ యా సమయములలో నేనేమి చేశానో గుర్తుచేసికొందును. ఏదో ఒక దినమున నా ఆఖరి ఘడియ వచ్చును. అపుడు మీరందరూ దానిని చూచెదరు. మనందరము దీనిని ఎదుర్కొన వలెను. అది చాలా నిశ్చయము. ఆ సమయము వచ్చినపుడు మనము ప్రతి ఒక్కరము దానిని చూచెదము.

21. ఈ సందర్భములో నాకు ఒక సంగతిని చెప్పవలెననిపించుచున్నది. దీనిని చెప్పుట బహు ఆవశ్యము. ఏదో చెప్పవలెనని నాకు నడిపింపు కలుగుచున్నది. అది నా హృదయాంత రంగమును పిండి చేయుచున్నది. నేనిది బలవంతముగా

చెప్పు చున్నాను. ఇది టేపగుచున్నదని నాకు తెలియును. ప్రపంచము దీనిని వినును. నేను ఒక కారణము చేత సేవను విడిచిపెట్టి యున్నాను. విడిచిపెట్టవలసి వచ్చినందుకు చింతించుచున్నాను. బహుశా మీలో చాలామంది దానిని విని యున్నారు. నేను కార్యాలయమును మూసివేయుచున్నాను. బయట స్థలములకు వెళ్ళుట లేదు.

22. ప్రభువు నన్ను ఎచ్చటికి నడిపించునో నాకు తెలియదు. నాకు అది సాధ్యము కాదు. ఆయన నా పట్ల ఏమి చేయునో తెలియదు. కాని నేను మార్గాంతమున ఎదుర్కొనవలసియున్న దానిని గూర్చి ఆలోచించుచున్నాను. ఈ జీవిత ప్రయాణములో నేను ఎన్నో తప్పులు చేశాను. నా హృదయ పూర్తిగా క్షమాపణ కోరుకొనుచున్నాను. నేను మానవుడను గనుక బలహీనుడను. నేను చెప్పరాని మాటలు, చేయరాని కార్యములు  చేసియుందును. కాని మానవమాత్రుడను గనుక బలహీనునిగా యున్నాను. మనందరికి అట్టి సమయములు వచ్చును.

23. ఈ యాత్ర చివరలో మన ప్రభువైన యేసు యొక్క మాటలు వినగోరుచున్నాను. అదే నా హృదయ వాంఛ. "నా నమ్మకమగు మంచి దాసుడా" అని ఆయన చెప్పవలెను. "నా యొద్దకు రమ్ము" అని ఆయన నాతో చెప్పుట వినగోరుచున్నానని ఇంతకు ముందు మీతో చాలాసార్లు చెప్పాను. కాని ఇపుడు నేనిది వినగోరుచున్నాను, "మంచి దాసుడా." "నా యొద్దకు రమ్ము" అను స్వరమును నేను ప్రత్యక్షంగా వినలేదు. కాని ఆలాగున బైబిలులో వ్రాయబడి యున్నది. కాని ఇపుడు నేను వినగోరుచున్నది ఇది : "భళా, మంచి దాసుడా!"

24. నా ప్రభువును, రక్షకుడును అగు యేసు క్రీస్తుకు నిజమగు దాసునిగా యుండగోరాను. చిరకాలము అదే నేను కోరితిని. అదే నా హృదయ కోరిక. నా సాక్ష్యము శుభ్రముగాను, మచ్చలేనిదిగాను ఉండవలెనని కోరుచున్నాను. ఆలాగే నిలబడితిని. నా తప్పులన్నింటిలోను ఆలాగే నిలచాను. నా పూర్ణ హృదయముతో ఆయనను ఇంకను ప్రేమించుచున్నాను. ఈ ఉదయమున నా పూర్ణ హృదయముతో అది చేయుచున్నాను.



164. దేవునిని కనుగొనుటకు ప్రయత్నించి వెదకుచున్న ఒక యువతిని గూర్చి ఒక రచయిత గాథ వ్రాయుచుండెను.

165. చాలాసార్లు మనము దేవుని కొరకు వెదకుచుందుము. దేవుని కొరకు చూచుచుందుము. ఎక్కడయినా దేవుడుండును. ఆయన ఎక్కడో పైన పెద్ద సింహాసనము మీద కూర్చొని లేడు. ఆలాంటి దేవునిని అందరూ నమ్మెదురు. ఆయన ఇచ్చట ఎక్కడో ఒక మహా సింహాసనము మీద కూర్చొని యున్నాడంటే అందరూ వచ్చెదరు. ఆయన పలాని పట్టణములో, పలాని చోట కూర్చొనియున్నా డంటే ఆ దేవునిని చూచుటకు అందరును తరలి వచ్చెదరు. [బ్రెన్‌హాం సోదరుడు తన వ్రేళ్ళతో చప్పుడు చేసెను – సంపా॥] అటువంటి దేవునిని అందరునూ నమ్మెద రు. ఇక విశ్వాసము అక్కర లేదు. విశ్వాసము యొక్క అవసరత ఇక ఉండదు. అదే వెయ్యేండ్ల పాలన. కాని ఈ రోజున ఆయన పిలచుచున్నాడు. అది చాలా మర్మయుక్తముగా కనబడుచున్నది. చూడలేనంత చీకటిగా యున్నది. ఏమి చేయవలెనో మీకు తోచుట లేదు. కాని మనము విశ్వాసము ద్వారా నమ్ముచున్నాను. దానిని మనము విశ్వసించుచున్నాము. ఆ కారణము చేతనే ఆయన ఈ విధంగా చేసెను. అందరూ దానిని చూచెదరు.

166. దేవుడు ఒక సింహాసనము మీద కూర్చొని యున్నాడనుకొనండి. లేక దేవుడు ఒక ప్రత్యేక స్థలములో యున్నాడనుకొనండి. అపుడు మనందరమును వెళ్ళి దేవా. నాకిది చేయవా? అని అడుగుదుము.

167. అవును, చేయుదునని ఆయన చెప్పును. [సహో॥ బ్రెన్‌హాం ఊదు చున్నారు – సంపా॥] అంతటితో అది జరుగును. చూచారా? దేవుడాలాగుండ వలెను అనుకొనుచున్నారు? అటువంటపుడు విశ్వాసమునకు చోటుండదు. ఇక విశ్వాసము వలన ఏమీ ప్రయోజనము లేదు.

168. ఈ లోకములోని ప్రతిమనిషి క్రైస్తవుడయినచో ఎట్లుండును? అందరూ ఆత్మ నింపుదల గల క్రైస్తవులయిన ఎడల ఎట్లుండును? ఇక మనకు విశ్వాసమనునది అవసరమే ఉండదు. కాని మనము విశ్వాసము ద్వారానే రక్షింపబడియున్నాము.

158. బలమగు దూత బలమైన స్వరముతో పలికినది. ఎవరు యోగ్యులని ప్రశ్నించినది. దీనిని విప్పగల సమర్థులెవరు?

159. అంతట పెద్ద ఈలాగు చెప్పెను, "ఏడువ వద్దు. యూద గోత్రపు సింహము జయించినది. యోగ్యత కలిగి యున్నది."

160. ఆయన గ్రంథమును తీసికొని విప్పెను. ముద్రలను తెరచెను. ఏమి జరిగెనో ఆయన ఎన్నడునూ చెప్పనే లేదు. బైబిలు ద్వారా ఏడు ముద్రలు విప్పబడుట మనము చూచునపుడు ఏమి జరిగినదో గమనించండి. ఇపుడు మనము ఈ ఏడు ముద్రల గ్రంథములోనే యున్నాము. సంపూర్ణ మర్మమును పట్టుకొని యున్నాము. దేవుని యొక్క విమోచనా దీవెనలన్నియును మనకున్నవి. గుర్తుంచుకొనండి. ఆయనే గొర్రెపిల్ల. దానిని ఆయన మాత్రమే విడిపించెను. గుర్తుంచుకొనండి. ఆ గ్రంథము వెనుకన ముద్రలున్నవి. లోపట కాదు. దాని వెనుక ముద్రించబడినది. వ్రాత కలిగి లేదు. ఆ గ్రంథమును విప్పగలిగిన యోగ్యుడు ఆయన మాత్రమే. ముద్రలను ఆయన మాత్రమే. బయలుపరచగలడు. దానిని చేయకలిగిన వాడు ఆయనే.

161. ఈ విషయములోనే వారందరూ తడబడుచున్నారు. దీనిని చూడండి. ఇదేమిటో అర్థమగుట లేదు. దానికి దైవ సంబంధమగు అర్థమును ఆయన మాత్రమే చెప్పగలడు. కాని అది వెనుక వైపునున్నది గనుక ఎవరూ ఏమియూ చేయజాలరు. అది కేవలము ఆయనకు మాత్రమే చెందును. ఆ ఏడు మర్మములను ఆయన మాత్రమే బయలుపరచగలడు. ఇక్కడ దానిని చూడండి. అది విమోచనా సంబంధమైనదని తెలియుచున్నది. సంఘము విమోచింపబడి యున్నది. విమోచింప బడవలసిన వారు ఎందరో యుండిరి.

162. మన నిండు హృదయములతో ఆయనను ప్రేమించుదము. మన చేతనయినదంతయూ చేయుదుము.

163. ఒక రచయిత ఒక కథ వ్రాయుచుండెను. నేనిక ముగించెదను. నెవిల్ సోదరునికి ఆరాధన అప్పగించెదను. మీరు ప్రత్యక్షతను అనుభవించుచున్నారా? ఓ! అది నాకు ఇష్టము. ఈ ఉదయ కాలమున దానిలోని మూడు వచనములను చూచాము. మరల తరువాత చూద్దాం.



25. ఆ కారణము చేతనే నేను సేవను బలవంతముగా విడిచిపెట్టవలసి వచ్చుచున్నది. ప్రజల మధ్య ఒక కలకలము లేచినందున నేనిది చేయవలసి వచ్చినది. నన్ను సేవకునిగా లేదా సోదరునిగా పిలచుచుచున్నారు. కాని కొందరు యేసుక్రీస్తనుచున్నారు. ఆలాగయితే నేను క్రీస్తు విరోధిగా ముద్రింపబడుదును. నేను అంత్యక్రీస్తుగా నా దేవునిని కలిసికొనుట కంటె ఈ సేవను మానుకొనుటయే నాకు మేలు. ఆలాగు నేను దేవుని సన్నిధిలో జీవించవలెను.

26. కొన్ని సంవత్సరాల క్రితం నేనిది విని ఇది సరసోక్తి అనుకొన్నాను. ఒక జంటను నేను కలిసికొన్నాను. వారు మన సహవాసములోనే యున్నారు. (ఈ ఉదయము వారిరువురిలో ఏ ఒక్కరూ ఇచ్చట కనబడుట లేదు) ఒకసారి నేను చేపలు వేటాడు సమయములో వారు వచ్చిరి. వారిట్లు అడిగిరి, "బ్రెన్‌హాం సోదరుడా, నీవు అభిషేకించబడిన క్రీస్తువు కావా?"

27. నేను వారిద్దరిని కౌగలించుకొని ఇట్లన్నాను, "సోదరులారా, నేను క్రీస్తుకు నిజమైన దాసునిగా ఉండగోరుచున్నాను. మీరు అటువంటి మాట మాట్లాడ రాదు. మరల ఎన్నడైనా ఆ మాట గాని మీరు పలికిన యెడల నేను నిర్మలమగు మనస్సాక్షితో సేవను త్యజించి పోవుదును. నేను నడిపించలేక పోయిన ఆత్మల విషయములో అపుడు మీరే బాధ్యులగుదురు. ఎందుకనగా మీరాలాగు తలంచుట వల్లనే నేను సేవ విడిచానని గుర్తుంచుకొనండి." అంతటితో ఆ సమస్య ముగిసిందని అనుకొన్నాను.

28. ఆ తరువాత మరి కొన్నిసార్లు నేను ఆ మాటను విన్నాను. కాని అది తప్పు. ఒకరోజు కెనడాలో ఒక సోదరుడు తన జేబులో యున్న చిన్న చీటిని తీసి చూపించెను. అందులో ఇట్లున్నది, "విలియం బ్రెన్‌హాం మా ప్రభువు." విలియం బ్రెన్‌హాం నామములో బాప్తిస్మమిచ్చుచున్నారు. నా విరోధి ఆ పని చేయుచున్న యెడల నేను దానిని ఏదో విమర్శగా భావించి యుందును. కాని ఒక ప్రశస్తమగు, ప్రియమగు సోదరుడు వచ్చి తన పాపములను ఒప్పుకొని తప్పులను క్షమించమని అడుగు చున్నాడు. నేను యేసు క్రీస్తునని నమ్మి ఒప్పుకొనుచున్నాడు.

29. నాకు ఇంటికి ఉత్తరములు వచ్చియున్నవి. చికాగో మరియు ఇతర స్థలముల నుండి ఫోనులు వచ్చి యున్నవి. దానిని నేను నమ్ముచున్నానో లేదో అని అడిగిరి.

30. గత కొద్ది దినములలో ఎన్నో రకముల ఉత్తరములు వచ్చి యున్నవి. ఆయా స్థలముల నుండి ఫోనులు వచ్చి యున్నవి. నేను క్రీస్తునని చెప్పుచున్నారు. సోదరులారా, అది చాలా భయంకరము, అవమానము. అపవాది యొక్క భక్తిహీనపు అబద్ధము! చూచారా? నేను మీ సోదరుడనని గ్రహించుడి. మీరా విధంగా పలికినచో నేను సేవను విడిచిపోవలసి వచ్చును. ఇటువంటి పరిస్థితులు వచ్చినపుడు క్రీస్తును ప్రేమించు వారెవరయినా గాని పారిపోక తప్పదు.

31. ఈ మధ్య నేను ప్రభువు యొద్దకు వెళ్ళాను. దీనిని మొదట నేను విని ఒక సంవత్సరం అయినది. నేను ప్రభువు యొద్దకు వెళ్ళాను. ఆయన నాకు లేఖనమును చూపించెను. యోహాను బోధించుచుండెను. అప్పటికి అనేక సంవత్సరముల నుండి వారికి భూమి మీద ప్రవక్త లేడు. వారందరూ ఈతనిని చూచి ఆశ్చర్యపడిరి. యోహానును మెస్సీయా అని పొరబడిరి. వారు యోహాను యొద్దకు వెళ్ళి అడుగగా అతడు తాను కాననెను. దానిని మీరు లూకా 3 వ అధ్యాయము 15 వచనములో చదువగలరు. అంతా నెమ్మదియగును గనుక ఊరకుండుడని చెప్పాను.

32. కాని ఇది ఇంత వరకు వచ్చినది గనుక నేను ఏదో ఇక చేయక తప్పదు. ఆ నది యొద్ద ప్రభుని దూత ప్రత్యక్షమైనది. దర్శనమును చూచాను. ఈ సంఘమునకు, లేదా ఈ ప్రపంచమునకు ఇదే చివరి వర్తమానము కావచ్చు. "ప్రభువు యొక్క దూత చెప్పిన దాని ప్రకారము ఆ సంగతులన్నియును సత్యము."

33. ప్రజలు నన్ను ప్రవక్తగా పిలచినా గాని నేను చాలాసార్లు మౌనంగా నిలబడ్డాను. ఎందుకనగా ఇంగ్లీషు భాషలో ప్రవక్త అనగా బోధకుడు లేదా ప్రవచించువాడు లేదా వాక్యమును ముందుగా బోధించు వాడు అని అర్థము. అందువలననే మీరాలాగు పిలచినా నేనేమియూ అనలేదు. కాని ఇపుడు నన్ను



నేను ఆ తరువాత రక్త సంబంధినై యున్నాను. నేను మాత్రమే ఈమెను విడిపించ గలవాడను. దానిని నేను చేసియున్నాను. నా కంటె ఇంకా ఎక్కువ సమీప బంధువు ఎవరయినా యున్నచో ఇపుడు ముందుకు రావలెను. అతడు సహేతువును చూపించ వలెను." లేని యెడల ఇక ఎన్నడునూ ఎవరునూ నోరు విప్పరాదు. ఆలాగున అతడు తన చెప్పును విడిచెను. దానిని సాక్ష్యముగా చూపించెను. నా సోదరుడు ఎలీమెలెకు యొక్క సమస్తమును విడిపించియున్నానని చెప్పెను. ఎందువలన? అతడు రక్త సంబంధియగు బంధువు. అతడు విడిపించగల సమీప బంధువు. ఎంత చక్కని దృశ్యము! అది చాలా అందమగు గాథ.

154. ఈ సమయమంతటిలోను రూతు విశ్రాంతి పొందుచూ కనిపెట్టు చున్నది. ఏమి జరుగునో అని చూచుచుండెను. అతడు తిరిగి వచ్చి సాక్ష్యమిచ్చెను. అతడు రూతును స్వీకరించెను. ఆమె అందమగు మోయాబీయురాలు. వారు వివాహము చేసికొని ఆస్తిని అనుభవించిరి. ఎంత చక్కని గాథ!

155. రూతు గాథలో మూడు దశలున్నవి. రూతు తీర్మానము చేసినది. ఆమె తన స్వదేశమును విడిచి వెళ్ళవలెనో లేదో అను తీర్మానమును చేసికొనినది. (సంఘము వలెనె) రూతు సేవ చేసినది. ఆమె పరిగె ఏరుకొనినది. రూతు ఇపుడు విశ్రమించు చున్నది. (సంఘము) రూతు బహుమానము పొందినది. ఆ తరువాత అదే జరిగినది. (సంఘము నీకు బహుమానమిచ్చును)

156. మనకు సమయము లేదు. బాప్తిస్మపు కార్యక్రమమున్నది. ఇపుడు పదకొండుపావు అయినది. వచ్చే ఆదివారము లేదా భవిష్యత్తులోని మరో ఆదివారము ప్రభుని చిత్తమయితే చెప్పుకొందము. ఏడు కొమ్ములు, ఏడు కన్నులు, ఏడు ముద్రలు, ఏడు పరిచర్యలు, ఏడు సంఘ దూతలు గూర్చి చూడండి. ఏడు నక్షత్రములు ఉన్నవి.

157. ఇక్కడ మొత్తం సంగతిని చూడవలెను. యోగ్యుడై యుండవలెను. యేసు మాత్రమే యోగ్యుడు. ఆయన రాకడలో మనము సంపూర్ణ విమోచనా ఆశీర్వచనమును అనుభవించెదము. సాత్వికులు భూమిని స్వతంత్రించుకొందురు. స్త్రీలు మరియు పురుషులు దేవుని కుమారులు గాను కుమార్తెలు గాను మారుదురు. సంపూర్ణ వెయ్యేండ్ల పాలన ఆరంభమగును. ఎంత చక్కని దృశ్యము!

విమోచకుడగుటకు దేవుడు శరీరము ధరించెను. 5 వ అధ్యాయములో ఆయనే యున్నాడు.

అయితే పరలోకమందు గాని భూమి మీద గాని భూమి క్రింద గాని ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను ఎవనికిని శక్తిలేకపోయెను.

ఆ గ్రంథము విప్పుటకైనను, చూచుటకైనను యోగ్యుడెవడును కనబడ నందున నేను బహుగా ఏడ్చుచుండగా –

ఆ పెద్దలలో ఒకడు – ఏడువకుము. ఇదిగో, దావీదుకు చిగురైన యూద గోత్రపు సింహము ఏడు ముద్రలను తీసి ఆ గ్రంథమును విప్పుటకై జయము పొందెనని నాతో చెప్పెను. (ఆయన వైపే మనము చూచుచున్నాము)

152. రూతు, నయోమి, బోయజులు చక్కని సాదృశ్యము. కరవు సమయములో నయోమి సంఘమును విడిచిపెట్టి వెళ్ళిపోయినది. దేశమును విడిచిపెట్టినది. మోయాబు దేశమునకు వెళ్ళి అక్కడ కాపురముండినది. ఆమె తన కున్నదంతయూ కోల్పోయినది. ఆమె భర్త ఎలీమెలెకు అక్కడుండగా చనిపోయినది. కావున అతని స్వాస్థ్యము ఎవరి వశమో అయిపోయినది. ఆమె తిరిగి వచ్చునపుడు తనతో కూడా అందమగు మోయాబీయ విధవరాలిని వెంటబెట్టుకొని వచ్చినది. క్రీస్తుకు సాదృశ్యముగా నున్న బోయజు ఈమెను చూచి ప్రేమించెను. ఆమె కొరకు ఎదురు చూచెను. ఆమెను విడిపించగోరెను. తన సోదరుడగు ఎలీమెలెకు పోగొట్టు కొనిన దానిని అతడు మాత్రమే ఆమెను అతడు భార్యగా పొందగలడు. అది ఒక్కటే మార్గము.

153. తన ఇతర సోదరులు విడిపించగలరో లేదో అడిగెను. అతడు తనకంటె సన్నిహితుడని తెలిసెను. కాని అతడు విడిపించలేకపోయెను. కావున దేవుని యొక్క ధర్మశాస్త్ర ప్రకారము ఖచ్చితంగా చేయుటకు వెళ్ళెను.

అతడు గవిని యొద్దకు వెళ్ళి చెప్పును విడిచెను. ఈలాగున బహిరంగముగా ప్రకటించెను. "ఈ రోజున నయోమికున్న దానినంతటినీ నేను విడిపించి యున్నాను. (నా సోదరుడు) ఎలీమెలెకు యొక్క ఆస్తినంతటినీ విడిపించి యున్నాను. ఇపుడు



అభిషేకించబడిన క్రీస్తు అనుచున్నారు. అది నేను భరించరానిది. దానిని నేను తట్టుకొనలేను.

34. కెనడాలో కూటములు ముగించుకొని వచ్చుచుంటిని. ఎస్కిమోలు లేదా ఇండియనులు నివసించు స్థలములలో నుండి వచ్చుచున్నాను. వారి మధ్యన నేనున్నాను.

35. ఇటువంటి సంగతి విని నా మనస్సు బ్రద్దలైపోయినది. నేను చాలా కాలం క్రితమే వేట పర్యటనను ఏర్పరచుకొన్నాను. కాని ఇది విని ఇక వెళ్ళలేక పోయాను. నాకు వేటలో ప్రమాదము సంభవించునని భయపడ్డాను. నా భావమును మీరు గ్రహించి యుందురు. నేను అంతగా వణికి పోయాను. ఇక్కడ నేను నిలబడుటకు సిగ్గువేసినది. నేను దీనిని సహించజాలను. ముప్పది ఒక్క సంవత్సరాల సేవ అపవాది యొక్క గోతి లోనికి పోయినట్లుగా భావించాను. నేను వెళ్ళిపోయిన తరువాత వారేమందురు? ఖచ్చితంగా వారిట్లే చెప్పెదరు. ప్రజల మీద నా యొక్క ప్రభావమును చూడండి. నన్ను ప్రజలు అంత్యక్రీస్తని పిలచెదరు. దానిని నేను తట్టుకోలేను.

36. నేను నా తుపాకీ మీద పడి అడవిలో చనిపోవుటకైనా సిద్ధమే గాని ఇది భరించలేను. కాని నా చిన్న జోసెఫ్ గూర్చి ఆలోచించాను. అతనిని నేను పెంచ వలెను. నాకు వేటాడవలసిన అవసరము లేదు. అందుకే నేను అడవులను విడిచి ఇంటికి వచ్చాను.

37. ఎనిమిది లేదా పది దినముల నుండి నేను అల్లకల్లోలంగా ఉన్నాను. నాకు మతి చలించినదని భయము కలిగినది. ఎవరూ నా యొద్దకు రావద్దని చెప్పాను. ఒంటరిగా నేను ఉన్నాను. అటువంటి స్థితిలో నేనున్నాను. నరముల బలహీనత ఏర్పడినది. అంతా అయోమయమే. చిందర వందరై పోయాను.

38. నాకు ఆశ్చర్యము కలిగి యున్నది. నాకు విరోధులయిన వారు ఆలాగన్నచో నేను పట్టించుకొనను. నేను నవ్వి ఊరుకొందును. కాని నా ప్రశస్త సోదరులు, సోదరీలు ఆలాగనుచుండగా నాకెంతో వేదన కలుగుచున్నది. ప్రభూ,

నేనిది భరించలేనని చెప్పాను. దానిని నేను దేవుని చేతులకే అప్పగించాను. ఇంకేమి చేయవలెనో తోచలేదు.

39. కొన్ని రాత్రుల క్రితం ప్రభువు నన్ను దర్శించెను. ఒక ప్రశస్తమగు శిశువును చూచాను. అదే సమయములో పసుపుగాను, నల్లగాను ఉన్న ఒక సర్పము నాతో ఏదో చెప్పినది. అది నా కాలును కరిచినది. కాని నాలో రక్తము ఎక్కువగా యున్నందున నాకేమీ ప్రమాదము జరుగలేదు. నేను క్రిందికి చూచాను. ముందు నన్ను కరచిన చోటనే అది మరల కరచినది. నేను వెంటనే తుపాకీ తీసి దానిని చంపాను. అది సరిగ్గా మధ్యలో కాటు వేసినది.

40. నేను తుపాకీ తీసి దాని తలను కాల్చివేయవలెనని తలంచాను. కాని ఆయన నాతో దానిని చంపవద్దు గాని నీ ప్రక్కనున్న కర్రను తీసికొనుమని చెప్పెను. నేను ఆ కర్రను పట్టుకొనుటకు వెనుకకు తిరుగగా అది అక్కడున్న చిన్న నీటి మడుగు లోనికి దొర్లుకొంటూ పోయినది.

41. ఇది ఇక ఏమీ హాని చేయజాలదులే అని తలంచాను. సోదరులు కూడా అదే రీతిగా భావించియుందురని నేను గ్రహించుచున్నాను. అది చావు దెబ్బతిన్నది గనుక చనిపోవునని తలంచాను.

42. ఇక్కడున్న వారిని చాలామందిని నేనడిగాను. చాలామంది ఇదే ప్రశ్నతో ఈ ఆలయము నొద్దకు వచ్చి నన్ను, నెవిల్ సోదరుని ప్రశ్నించుచున్నారు. సోదర సోదరీలారా, నేను క్రీస్తు యొక్క దాసునిగా ఉండవలెనని మీ యెదుట ప్రయత్నించ లేదా? నేను మీ సోదరునిగా యుండుటకు ప్రయత్నించలేదా?

43. ఏది ఏమైనా గాని జనులు ప్రశస్తమైన వారే గాని వారిపై ఒక ఆత్మ పనిచేయుచున్నది. చాలామంది ఇది నన్ను అడిగారు. అది ఒక ఆత్మ. కాని ఈ రోజున అది చావు దెబ్బతిని వెంటనే చనిపోవునని నేను తలంచుచున్నాను. అపుడు నేను తిరిగి సేవలోనికి తిరిగి వచ్చుదును. అంతవరకు మీరందరూ నా కొరకు ప్రార్థించవలెనని కోరుచున్నాను. ఏమి చేయవలెనో నాకు తోచుట లేదు. నా స్థలమును అమ్మకానికి పెట్టాను. నేనిది తట్టుకొనలేను. ఇంకా నేనిక్కడ ఉండలేను.



148. విమోచనము గూర్చి కొద్దిగా చూద్దాం. మొదటగా ఈ విమోచించు వ్యక్తి యోగ్యుడై యుండవలెను. సరయిన వ్యక్తియై యుండవలెను. యేసు క్రీస్తు కన్యక గర్భమున జన్మించుట ద్వారా ఇది నెరవేరెను. ఆయన దేవుడై యున్నాడు. ఆయన దేవుడై యుండి మానవునిగా మారెను. ఆయన శరీరధారియైన దేవుడు. ఆయన యోగ్యుడై యుండవలెను. యేసు క్రీస్తు యొక్క రక్తము ఆయనను యోగ్యునిగా చేసెను. దానిని మీరు I పేతురు 1:18–20 వరకు చూచిన యెడల కనుగొందురు. మీరు వాక్యములు వ్రాసికొనవలెను. ఆయన యోగ్యుడై యుండవలెను. ఆయన యోగ్యుడే. ఎందుకనగా ఆయన మానవ రూపమును ధరించుకొనెను. ఆయన నరుడాయెను. దేవుడు మన రక్త సంబంధిగా వచ్చెను. యెహోవా దేవుడు శరీర ధారియై మన మధ్య నివసించి యోగ్యుడాయెను. ఇది చాలా చక్కని భాగము. అందమగు దృశ్యము. ఆమేన్.

149. ఆయన జయించెను. దేవుడు మానవ రూపమును ధరించెను. ఆయన భూమి మీదికి వచ్చెను. చిన్న శిశువుగా జన్మించెను. మన మధ్య నడిచెను. ఆయన తన పరిశుద్ధ రక్తము ద్వారా జయించెను.

150. తన స్వంత ఆస్తిని విడిపించుటకై పాత నిబంధనలో ఒక వ్యక్తి ఏమి చేయును? పదిమంది పెద్దలను తీసికొని వెళ్ళి గవిని యొద్ద నిలబడును. తాను చేయనై యున్న దానిని గూర్చి తెలియచేయును. పోగొట్టుకొనిన దానిని విడిపించబోవుచున్నట్లు చెప్పును. తానెవరో వారికి తెలియపరచుకొని సాక్ష్యమును చూపించును. రూతు మరియు రక్త సంబంధియగు బోయజు గాథలో ఎంతో చక్కని దృశ్యమును చూడగలము. (నేను ఇక్కడ చిన్నగా వ్రాసి యుంచాను. ఈ ఉదయము కొద్దిగా ఉద్రిక్తతగా యున్నందున మరచిపోకుండునట్లు ఇది వ్రాశాను) రూతు గాథను మనం ఈ మధ్య చూచాము. ఈ విశ్రాంతి గూర్చిన మూడు దశలను మీరు గమనించవలెనని కోరుచున్నాను.

151. సంఘము యొక్క విశ్రాంతిని గూర్చి మీరు గమనించవలెనని కోరుచున్నాను. చక్కని సాదృశ్యము. అపుడు చూడండి. రక్తసంబంధియగు విమోచకుడు అను ప్రసంగము విన్నారు. [పలుకబడిన వాక్యము. Vol 6. No. 8 – సంపా॥]

స్వాస్థ్యము. గాబ్రియేలు నిశ్చయంగా యోగ్యుడే. మిఖాయేలు యోగ్యుడే కావచ్చు. ఇంకా యోగ్యులండి యుందురు. కాని ఏ మానవుడును యోగ్యుడు లేడని చెప్పబడినది. చూచారా? యోహాను బిగ్గరగా ఏడ్చెను.

141. అతడు యోగ్యుడు కానందున ఏడ్చెనని చాలామంది వ్యాఖ్యానించెదరు గాని అది తప్పు.

142. అతడు పరిశుద్ధాత్మ వశుడై యుండెను. అతడు ఏ పొరపాటు లేనివాడు. కావున తాను అయోగ్యుడనని ఏడ్చుట కాదు గాని ఎవరూ యోగ్యులు లేరని ఏడ్చెను.

143. అంతట ఒక పెద్ద లేదా బలమగు దేవదూత వచ్చి "ఏడ్వకుము. యూదా గోత్రపు సింహము, (ఆమేన్) దావీదు వేరు. జయించెనని" చెప్పెను. ఆమేన్. జయము పొందెనని అర్థము. గ్రంథమును తీసుకొనుటకు అతడు యోగ్యుడు! ఆమేన్.

144. గుర్తుంచుకొనండి. ఈ సమయము వరకు ఈయనను అతడు చూడనే లేదు. ఎందువలన? ఆయన సింహాసనము మీద కూర్చొని యుండెను. దేవుని సింహాసనము. ఆయనే మందిరము లోపట యున్నాడు. ఈ సమయము వరకూ అతనిని ఆయన చూడలేదు. సింహము వచ్చునని ఆ యోహాను ఎదురు చూచు చుండెను గాని ఒక గొర్రెపిల్ల వచ్చుటను అతడు చూచి చాలా ఆశ్చర్యము పొందెను.

145. సోదరులారా, చూడండి. సాత్వికము ద్వారా, మాధుర్యము ద్వారా, పరిశుద్ధాత్మ ద్వారా మనము జయించెదము. ఏదో గొప్ప మేధావి వలన జయించము. కాని తన్ను తాను తగ్గించుకొనిన వాని ద్వారానే జయించుదుము. క్రీస్తు దాసుని ఒక వేళ అందరూ త్రోసివేయవచ్చును. కాని అతడే జయశాలి.

146. అతడు జయించెను. అతడు గ్రంథమును తీసికొని దానిలోని ముద్రలను విప్పుటకు యోగ్యుడని చెప్పెను.

147. ఆ ఏడు ముద్రలలో ఏమున్నదో ఈ రోజు కాదు గాని మరి కొంత సమయము తరువాత చూద్దాం.



నేను పూర్తిగా పిచ్చివానినయి పోవుదును. నా కొరకు మీరు ప్రార్థించవలెనని అడుగుచున్నాను.

44. గుర్తుంచుకొనండి. మీరు నన్ను క్రీస్తు దాసునిగా విశ్వసించు చున్నారు. గుర్తుంచుకొనండి. వారు లేవనెత్తిన ఈ మాట పూర్తిగా అబద్ధము. అది తప్పు. యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. అది తప్పు. దానితో నాకేమీ సంబంధము లేదు. నేను మీ సోదరుడను.

మన శిరములు వంచుదము.

45. పరమ తండ్రీ, నా శరీరము కంపించుచున్నది. నా చేతులు ముడుచుకు పోవుచున్నవి. నా బొటన వ్రేళ్ళు నా చెప్పులలో కుదించుకుపోవు చున్నవి. ఓ దేవా, కృప చూపుము. ప్రభువా, ఇందుకొరకేనా నేను ఇంత కాలం పని చేసినది? ప్రభువా, నీవు నా పట్లను, అందరి పట్లను కృప చూపమని అడుగు చున్నాను. ఆ ప్రశస్తమగు ప్రజలు తమ తప్పును చూడకలుగునట్లు కృప చూపుము. వారు నా హృదయము బ్రద్దలు చేసిరి. నాదే కాదు. రక్షకుని హృదయమును ముక్కలు చేసిరి. మా పరమతండ్రీ, మా తప్పులను క్షమించుమని ప్రార్థించు చున్నాను. క్రీస్తు యొక్క పరిశుద్ధ రక్తము ఇపుడు మమ్మును శుద్ధీకరించును గాక! మా క్రైస్తవ ప్రేమ మరియు సహవాసము గట్టిగా బంధింపబడు గాక! మా ఐక్యతను ఆశీర్వదించుము.

46. దేవా, మా సోదరులను, సోదరీలను సమీపించిన శత్రువు చావు దెబ్బతిని ఇక బ్రదుకకుండునట్లుగా చేయుము. ప్రభువా, దానిని చంపుము. తండ్రీ, నీవు ఆలాగు చేసినపుడే నేను మరల సేవ లోనికి వచ్చెదను. ప్రభువా, అంతవరకు నేను హృదయము పగిలిన నీ దాసునిగా నుండి కనిపెట్టి ఎదురు చూచెదను. దేవా, ఇది నా శక్తికి మించిన కార్యము. ప్రభువా, కన్నీటితోను, వేదనతోను నేను దీనిని ఆపుటకు ఎంతో ప్రయత్నించాను. వారికి నచ్చ చెప్పాను. (నీవు నా హృదయము నెరుగుదువు) ఇంక నేను ఏమీ చేయలేను. తండ్రీ, ఈ వేదిక మీద నుండి నేను దీనిని నీ చేతికి అప్పగించుచున్నాను. ఎన్నో సంవత్సరముల పాటు నేను ఈ వేదిక మీద నుండి బోధించాను. నేను దీనిని నీ చేతికి అప్పగించుచున్నాను.

47. తండ్రీ, నీవు దీనిని నీ స్వంత దైవ మార్గములో చూడుము. ఇదంతయూ సద్దు మణిగిన తరువాతనే నీ దాసుడు తిరిగి నీ పనిలోనికి వచ్చును. ప్రభువా, అంత వరకు నేను నీ మాట వినుటకు చేచి యుందును.

48. ఇపుడు నీవు మమ్మును ఆశీర్వదించుము. ఈ రోజు మాకు గొప్ప కూటముననుగ్రహించుము. నేను ఈ లోకమునకు దీనిని బహిరంగముగా తెలియ పరచాను. మేము కేవలము ఇందుకొరకే ఇచ్చటికి రాలేదు. తండ్రీ, నేను నిన్ను ప్రేమించుచున్నాననియు, నీ పక్షముగా నిలబడియున్నాననియు వారు తెలిసికొన వలెను. అదే నా కోరిక. ప్రభువా, ఒక వేళ నేను వెడలిపోవవలసి యున్నచో, శుద్ధ హృదయముతో నన్ను వెడలిపోనిమ్ము. నేను నిన్ను నమ్మి నీ యందు విశ్వాస ముంచితినను మంచి సాక్ష్యము నాకిమ్ము. తండ్రీ, దయచేయుము. నిన్ను నేను స్తుతించెదను. యుగా యుగములు నీకు మహిమ చెల్లించెదము. యేసు క్రీస్తు నామములో అడుగుచున్నాము. ఆమేన్.

49. ఇపుడు మనము బైబిలులోని లేఖనమును చూద్దాం. ఈ ఉదయమున అది మంచిదని నేననుకొన్నాను. నెవిల్ సోదరుడు మరో విధంగా భావించని యెడల కొద్ది నిమిషములు కొనసాగించెదను.

50. మరల నేను ఈ మాటను ఒక్కసారి కూడా మీ యొద్ద నుండి వినగోరుట లేదు. ప్రార్థన చేసి ఆ విషయమునకు అంతము కలుగజేయండి. చూచారా? నాకిపుడు ఏబది రెండు సంవత్సరములు. దేవుడింకా నన్ను బ్రదుక నిచ్చినచో మరి కొద్ది సంవత్సరములు జీవించెదను. నాకియ్యబడిన సమయములోని ప్రతి ఘడియను క్రీస్తు కొరకే ఖర్చు చేయగోరుచున్నాను. కావున గుర్తుంచుకొనండి. నేను ఈ బాధను తట్టుకొనలేక నిష్క్రమించుచున్నాను.

51. ఇపుడు ప్రకటన గ్రంథములోని 4 వ అధ్యాయమును చదువుదము. ఒక రోజున కొంత చదివి దీనిని విడిచిపెట్టి యున్నాము. ప్రకటన 4 వ అధ్యాయము. చివరి వచన భాగమును చదువుదము. ఎందరికి ప్రకటన ఇష్టము? అద్భుతము! 5 వ అధ్యాయము నొద్ద మనము విడిచిపెట్టుదము. అవునా? 4 వ అధ్యాయములోని



134. సహో॥ టోనీ వచ్చి, "నెవిల్ సోదరుడా, బ్రెన్హాం సోదరుని ఆస్తిని నేను కొందును నాకు అమ్ముము" అని చెప్పినా ఆలాగున జరుగుటకు వీలు లేదు.

"అయ్యా! నేనది అమ్మను" అని నెవిల్ సోదరుడనును.

"దానిని ఎంతకు ఇచ్చెదవు?"

"ఇరవై అయిదువేల డాలర్లు."

135. నీకు నేను ముప్పది అయిదువేల డాలర్లు ఇచ్చెదను అమ్ముమన్నాగాని కుదరదు.

136. "దానికి నీవెంత చెల్లిచినా గాని దానిని అమ్ము హక్కు నాకు లేదు" అనును.

137. కాని బిల్లీపాల్ వచ్చి, నా తండ్రి ఆస్తి నాకు కావలెను గనుక ఇదిగో ఈ ఇరవై అయిదువేల డాలర్లు తీసికో అనగానే దానినతడు ఇచ్చివేయవలసినదే. అది అతని హక్కు, అది చట్టము.

138. హల్లెలూయా! క్రైస్తవులగు మీరు దీనిని గ్రహించగలరని నమ్ము చున్నాను. మనము భూమికి ఉప్పుగా ఉన్నాము. దేవుడు దీనిని తన కుమారులకు ఇచ్చెను. సమస్త సృష్టి మీదను, సర్వ జంతువుల మీదను, ప్రతి జీవము మీదను ఆయన మనకు అధికారమిచ్చెను. కాని మన తండ్రియగు ఆదాము దీనిని కుదువ పెట్టెను. సాతాను దానిని పొందెను. కాని అది ఎవరికి దక్కును? దాని యొక్క నిజమగు యజమానియగు దేవునికే చెందును. ఆయన దానిని చేసెను. ఆమేన్!

139. దానిని విమోచించగల యోగ్యుడు లేక యోహాను బిగ్గరగా ఏడ్చెనని మనము చదువుటలో ఆశ్చర్యము లేదు. అతడు తప్పక యోగ్యుడై యుండవలెను. యోహాను ఇట్లనెను, "ఆ గ్రంథమును తీసికొనుటకు గాని, దానిని చూచుటకు గాని, దానిని విప్పుటకు గాని దానిలోని ముద్రలను తెరచుటకు గాని భూమి మీదను, భూమి క్రిందను, ఆకాశమందును, మరెచ్చటను ఎవరూ లేనందున బిగ్గరగా ఏడ్చెను."

140. ఏ మనిషియూ లేదు. దేవదూతలను అతడు ఏమీ చిన్న పుచ్చుట లేదు. గుర్తుంచుకొనండి. ఈ భూమి దేవదూతలకు ఇవ్వబడలేదు. ఇది మానవులకు

కాండము 25:23 నుండి 24. అందులో మీరు విడిపించు పద్ధతులను చూడగలరు. దానిని మీరు వ్రాసికొనండి. యెహోషువా ద్వారా దేవుడు భూమిని ఇశ్రాయేలీయులకు పంచి ఇచ్చెను. ప్రతి గోత్రమునకు, ప్రతి వ్యక్తికి ఇవ్వబడెను. అతని [illegible] స్వాస్థ్యమును అతని పిల్లలు తీసికొనిరి.

131. ఒక వ్యక్తి తనకున్నదంతయును తాకట్టుకొని దరిద్రుడయి పోయెననుకొనండి. అతని సమీప రక్త సంబంధి మాత్రమే దానిని విడిపించగలడు. కాని అది చివరకు రాక తప్పదు. కొద్ది కాలము మాత్రమే దానిని అతడు పట్టుకొని యుండును. అది తిరిగి అసలు యజమాని యొద్దకు రావలసి యున్నది. అది తన తండ్రికి ఇవ్వబడినదయినచో తప్పక అతనికే తిరిగి చెందును. రక్త సంబంధియగు బంధువు దానిని విమోచించును. రుణము చెల్లించు వరకు అది వారి యొద్ద ఉండును. కాని సరయిన వ్యక్తి వచ్చి, రుణము చెల్లించినప్పుడు [illegible].

132. ఉదాహరణకు నాకు కలిగియున్న కొంత ఆస్తిని నేను తాకట్టుకొన్నాను లేదా నెవిల్ సోదరునికి అమ్మివేశాననుకొనండి. అతడు యూదా గోత్రము [illegible] మరో గోత్రమునకు చెందినవాడనుకొనండి. లేదా ఒక అన్యునికో [illegible]. అతడు దానికి హక్కుదారుడు మరియు స్వంతదారుడు అగును. అతడు నాగలి [illegible] దున్ని, పంట పండించి ఇంటికి తీసుకొని పోవును. నిజంగానే అది అతనిదగును. కాని ఇశ్రాయేలు చట్ట ప్రకారము కుదువ పెట్టినది అతని స్వంతము కాదు. లేవి కాండము 25 వ అధ్యాయములో దానిని మీరు చదువ గలరు. దానిని వారు చట్టరీత్యా పొందజాలరు. దానిని వారు పట్టుకొని యుందురు. అంతే.

133. మరల నా కుమారుడు బిల్లీ వచ్చి ఆ భూమిని కొనగోరెనను కొనండి. అది అన్యుడగు నెవిల్ సోదరుని యొద్దనో, మరొకరి యొద్దనో ఉన్నదనుకొనండి. ఇపుడు నా రక్త సంబంధి వచ్చెను. ఇతడు నా రక్త బంధువు. కావున దానినతడు ఇచ్చివేయవలెను. వెల చెల్లించబడిన పిదప ఇక అతడు ఇచ్చి వేయవలెను. ఆ భూమికి ఇరవై ఐదు వేల డాలర్లు చెల్లించవలెనని చెప్పిన యెడల ఆ వెల చెల్లించి దానిని తిరిగి పొందును.



నాలుగు జీవులను చూచియున్నాము. ఇపుడు వాక్యమును సమీపించు చున్నాము. గతంలోని వాటిని మరచిపోవుదము.

52. తండ్రియగు దేవా, ఇపుడు ఉద్రిక్తతలో యున్న నాకు సహాయము చేయుము. గతములో జరిగిన దానిని మరచిపోయి ఇపుడు వాక్యమును సమీపించు చున్నాము. ఉన్నత పిలుపునందుకొని గురి యొద్దకు పరుగిడుచున్నాము. క్రీస్తు దాసునిగా యుండుటకు ఉన్నత పిలుపును పొందియున్నాము. ఈ ఉదయమున మాకు వాక్యమును ఇచ్చి మా ఆకలిగల ఆత్మలను పోషించుము. ఏలయనగా మేము ఎదురు చూచుచున్నాము. ప్రభువా, పరిశుద్ధాత్మ యొక్క ప్రశస్త అభిషేకము కొరకు కనిపెట్టుచున్నాము. ప్రభువా, మా మధ్యకు రమ్ము. మా పాపములను, అపరాధములను క్షమించి నీ దాసులుగా నిలబట్టుకొనుము. యేసు నామములో దీనిని అడుగుచున్నాము. ఆమేన్.

53. సంఘ కాలములను మనము చూచియున్నాము. అవి చివరి ఏడు సంఘ కాలములు. కొందరు ఈ సంఘ కాలములను గూర్చి వ్రాయుటకు ప్రయత్నించు చున్నారు. ఇపుడు మనము ప్రకటన గ్రంథము 4 వ అధ్యాయమును చూద్దాం. ఇది ఏమిటి? యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షత. ప్రకటనను లాటిన్‌లో అపోకలిప్స్ అందురు. దాన్ని అర్థము బయలుపరచబడుట, ముసుగు తీయుట, చూపించుట, బయటపెట్టుట అని అర్థము. భూత, భవిష్యత్, వర్తమాన కాలములలో యున్న యేసు క్రీస్తు ప్రత్యక్షతను బయటకు చూపించుటయే. ఆయన దావీదు యొక్క వేరు మరియు చిగురు అయి యున్నాడు.

54. ఇపుడు నాలుగవ అధ్యాయము. సంఘ కాలములను చూచిన తరువాత యోహాను పరమునకు కొనిపోబడెను. కొద్దిగా ఆ వెనుక గాథను చూద్దాం.

55. 5 వ అధ్యాయములోని కొన్ని వచనములను చదివినచో బాగుండును. ఆ వెనుక గాథను మనం చూద్దాం.

మరియు లోపటను వెలుపటను వ్రాత కలిగి ఏడు ముద్రలు గట్టిగా వేసి యున్న ఒక గ్రంథము సింహాసనము నందు ఆసీనుడై యుండు వాని కుడి చేత చూచితిని.

మరియు దాని ముద్రలు తీసి ఆ గ్రంథము విప్పుటకు యోగ్యుడైన వాడెవడని బలిష్ఠుడైన ఒక దేవదూత బిగ్గరగా ప్రచురింపగా చూచితిని.

అయితే పరలోకమందు గాని, భూమి మీద గాని, భూమి క్రింద గాని ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను ఎవనికిని శక్తిలేకపోయెను.

ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను యోగ్యుడెవడును కనబడనందున నేను బహుగా ఏడ్చుచుండగా –

ఆ పెద్దలలో ఒకడు – ఏడువకుము. ఇదిగో దావీదుకు చిగురైన యూదా గోత్రపు సింహము ఏడు ముద్రలను తీసి ఆ గ్రంథమును విప్పుటకై జయము పొందెనని నాతో చెప్పెను.

మరియు సింహాసనమునకును ఆ నాలుగు జీవులకును పెద్దలకును మధ్యను వధింపబడినట్లుండిన గొఱ్ఱెపిల్ల నిలిచి యుండుట చూచితిని. దానికి ఏడు కొమ్ములును, ఏడు కన్నులును ఉండెను. ఆ కన్నులు భూమి యందంతటికి పంప బడిన దేవుని యేడు ఆత్మలు.

ఆయన వచ్చి సింహాసనము నందు ఆసీనుడై యుండు వాని కుడి చేతిలో నుండి ఆ గ్రంథమును తీసికొనెను.

అవి మొదటి ఏడు వచనములు.

56. ఇపుడు ప్రకటన 3 వ అధ్యాయములో సంఘ కాలాంతమును మనము కనుగొందుము. లవొదికయ కాలముతో అంతమయినది. అది నులివెచ్చని సంఘ కాలము. అది జరిగిన వెంటనే యోహాను ఆత్మవశుడై పరమునకు కొనిపోబడుటను చూచెదము. అతడు భూత, భవిష్యత్, వర్తమాన సంగతులను చూచెను. ప్రకటన గ్రంథము 19 వ అధ్యాయము వరకు మనము అసలు సంఘమును చూడము. ఆ తరువాత అది తన ప్రభువుతో కూడా తిరిగి వచ్చును. రక్తములో కడుగబడి మహిమనొందును.

57. చివరి భాగములో యోహాను ఎక్కడున్నాడో చూద్దాం. గత వర్తమానములో దానిని మనం కనుగొన్నాము. ఆ పూర్వగాథను కొంత చూద్దాం. నిన్న



యేసు కూడా పలికెను. వాడు ఈ లోకపు దేవుడై యుండి జనుల నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేయుచున్నాడు. వాడే ఈ లోకమునకు దేవుడు. ఆయన పరలోకపు దేవుడు. ఇపుడిది ఆయనకు స్వయంగా చెంది యుండలేదు. దీనికి ఆయన యజమాని కాదు. అది కుదువ పెట్టబడినది.

126. ఆదాము దీనిని, ఇందులో యున్న సమస్తమును కుదువ పెట్టెను. అసలు నిత్య జీవము మరియు భూలోక స్వాస్థ్యము మనదే. మత్తయి 5 లో యేసు చెప్పెను : "సాత్వికులు ధన్యులు వారు భూమిని స్వతంత్రించుకొందురు." చూచారా? ఇపుడది మన వశములో లేదు.

127. చూడండి. అది ఆదామునకు గాని అతని సంతానము వారెవరికీ గాని చెందలేదు. ఆదాము యొక్క సంతానము కూడా అంతయూ పూర్తిగా పోగొట్టు కొనెను. ఇది ఆదాము సంతానము కాదు. ఈ లోకమును ఎంత శృంగారముగా మనము దిద్దుటకు ప్రయత్నించినా గాని, ఎంతో పెద్ద భవనములు నిర్మించి ఏదేదో చేయుటకు ప్రయత్నించినా గాని ఇది మాత్రము ఆదాము యొక్క సంతతికి చెందదు. ఇది ఆదాము యొక్క సంతానమునకు వెళ్ళదు. ఎందుకనగా సాతాను దీనిని చేజిక్కించుకొని లోపల పెట్టుకొని తాళము వేసికొనినది. నిజము. దానిని ఆదాము కుదువ పెట్టెను.

128. చాలా సంగతులు చెప్పుకొనవచ్చును. కాని మీ యొక్క సమయమును మరీ ఎక్కువగా నేను తీసికొనను. ఎందుకనగా మనకు బాప్తిస్మములున్నవి. సరే.

129. దానినతడు ఆక్రమించుకొనియున్నాడు గాని దానికి నిజంగా హక్కు దారుడు కాడు. సాతాను దాని యాజమానుడు కాడు. చట్ట సమ్మతముగా పొందిన వాడు దానిని పోగొట్టుకొనెను. దానిని విడిపించవలసిన అవసరత యున్నది. సమీప బంధువు మాత్రమే దానిని విడిపించు హక్కును కలిగి యున్నాడు. యేసు క్రీస్తు యొక్క కన్య మరియు జన్మలో దీనిని చూడగలము.

130. ఇక్కడ నేను ఒక సంగతి చెప్పగోరుచున్నాను. మొదటగా మనము పొందవలసి యున్న దానిని గూర్చి పాత నిబంధనలో మనము చూడగలము. ఇక్కడ నేను వ్రాసి యుంచాను. లేవీ కాండము 25 వ అధ్యాయములో యున్నది. లేవీ

స్వాస్థ్యము నంతటినీ తిరిగి విడిపించెను. దాని భావము ఏమనగా ఒకపుడు ఒక దానిని కలిగి యుంటిమి గాని ఇపుడది లేదు. కాని ఈ గొర్రెపిల్ల వచ్చి దానిని విడిపించెను. చూచారా? మనము మనకున్నదానిని పోగొట్టుకొంటిమి.

123. ఇపుడు గమనించండి. మనమేమి పోగొట్టుకొన్నాము? ఆదామునకు నిత్య జీవము ఇయ్యబడినది. ఆ చెట్టు ఫలమును తినినంత కాలము అతనికి నిత్య జీవముండెను. ఆదాము భూమిని స్వతంత్రించుకొనెనని మనము ఎరుగుదుము. అతడు భూమి మీద ఒక దైవము వలె యుండెను. భూమి ఆతనిదే. సమస్తము అతని చేతికి ఇయ్యబడినది. అతడు దానితో త కిష్టమైన ప్రకారము చేయగలడు. దానికతడు పేరు పెట్టెను. దానిని పిలచెను. తన కిష్టమైన రీతిగా చేసెను. అతడు నిజంగా దేవుని కుమారుడు.

124. అయితే పడిపోయిన తరువాత ఆదాము తన హక్కును పోగొట్టుకొని స్వాస్థ్యమును కుదువ పెట్టెను. దానిని సాతానుకు అతడు కుదువ పెట్టెను. సాతాను దాని హక్కును తీసికొనెను. ఆదాము చాలా నిస్సహాయునిగా యుండెను. ఎందుకనగా తన హక్కును తిరిగి పొందజాలలేకపోయెను. తన హక్కును కోల్పోయెను. సాతాను దానిని అక్రమంగా ఆక్రమించుకొనెను. దానిని స్వతంత్రించుకొని భూమి మీద దైవముగా మారిపోయెను. ఆలాగని బైబిలు చెప్పుచున్నది. దానిని సాతాను స్వతంత్రించుకొనెను. దానిని నిజంగా చట్టరీత్యా పొందలేదు గాని ఆక్రమించుకొనెను. దానిని మీరిపుడు గమనించారా? దానిని సాతాను వశపరచుకొనినది. తన చేతిలో దాచుకొనినది. దాని చేతిలో మరణమున్నది. భూమి దాని చేతిలో యున్నది. ఈ లోకము దానికే చెందును. ప్రతి దేశము దానికే చెందును. సర్వ లోకమును వాడు ఏలుచూ వశపరచుకొను చున్నాడు. లోకములో ఉన్న సమస్తమును వశపరచుకొనుచున్నాడు. సాతాను ఆలాగున చేయుచున్నాడు.

125. కాని మనము లోక సంబంధులము కానందుకు దేవునికి వందనములు చెల్లించుచున్నాము. చూచారా? అది గుర్తించవలెను. సంఘము వాడి వశములో లేదు. లోకమును మాత్రమే వాడు వశపరచుకొని యున్నాడు. వారు అపవాది సంబంధులని, వాడు ఈ లోకమునకు దేవుడని చెప్పుకొనుచున్నాడు. అది నిజమేనని



నేను దానిని క్లుప్తముగా చూచాను. దానిని గూర్చి కొంత నేను మాట్లాడాను. యోహాను పరమునకు కొనిపోబడి కొన్ని సంగతులను చూచెను. ఆయన నాకు ఒక ప్రత్యక్షత ననుగ్రహించుటను నేను చూచాను. ఆయన పునరుద్ధానము తరువాత చాలామంది ఆయనతో కూడా ఉండిరి. "నీ రొమ్మున అనుకొనియున్న ఇతనికి (యోహానుకు) ఏమి సంభవించుననని" వారు ప్రశ్నించిరి.

58. "నేను వచ్చు వరకు అతడుండుట నాకిష్టమయితే మీకేమి?" అని ఆయనడిగెను.

59. అపుడు ఒక బోధ బయలువెళ్ళినది. ఎంత తేలికగా అది ప్రారంభమగునో చూచారా? యేసు వచ్చు వరకూ, లేదా ఆయన రెండవ రాకడ వరకూ యోహాను మరణించడని వారు సిద్ధాంతము పుట్టించిరి.

60. యేసు ఎన్నడూ ఆ విధంగా పలుకలేదు. "నేను వచ్చు వరకు అతడుండుట నాకిష్టమయితే మీకేమి?" అని ఆయన ప్రశ్నించెను.

61. ఆతడు పరలోకమునకు ఆరోహణుడగుటను మనము చూతుము. ప్రభువు రాకడ వరకు జరుగబోవు సంగతులనన్నింటినీ అతడు చూచెను. జరుగబోవు వాటినన్నింటినీ చూచెను. యోహాను దాదాపు తొంబది సంవత్సరములు జీవించి చనిపోయెను. స్వాభావిక మరణమును పొందెను. (అపోస్తలులతో ఇతడొక్కడే ఆలాగు చనిపోయెను) పత్మసు ద్వీపములో నుండి పరవాసిగా నుండిన తరువాత ఇది జరిగెను.

62. ఒక గొప్ప సంగతి యున్నది. (వారు నల్లబల్లను క్రిందికి దించివేసిరను కొనుచున్నాను) ఈ ప్రముఖ సంగతిని చెప్పు ముందుగా దీనిని నేను నొక్కి చెప్పగోరు చున్నాను. ఓ! ఇది అద్భుతము! ఇది చాలా అద్భుతమగు అధ్యాయము.

63. ఆ తరువాత అధ్యాయము ఈ ముద్రలను విప్పుటతో ఆరంభమవును. ఈ సం[illegible]ని మనము దాటిపోయి బైబిలులోని ఆ యా చోట్లకు వెళ్ళవలెను. ఆ ముద్రలు విప్పబడినపుడు వాటిలోని మర్మములను మనము చూచెదము. అవి చాలా మహిమకరములు. ఆత్మ సంబంధమగు విటమినులు సమృద్ధిగా యున్నవి.

64. కొన్ని ప్రాముఖ్యమగు విషయములను నేను మీ ఎదుటికి తీసికొని రావలెనని కోరుచున్నాను. జీవులను చూచాము. (4 వ అధ్యాయము చివర) యోహాను ఆ నిబంధన మందసమును చూచి గమనించెను. ఇశ్రాయేలీయులు సాగిపోవు చుండగా వాటినెట్లు ఏర్పాటు చేసిరో మీరు గమనించారా? జీవులను అక్కడ చూచాము. ఈ జీవులు దేవదూతలు కావని గ్రహించాము. మనుష్యులు కారు. అవి కెరూబులు. పాత నిబంధనలోని మందసములో వీటిని మనము కనుగొందుము. క్రొత్త నిబంధనలో వీటి చూతుము. మరల ప్రభువు వచ్చినపుడు వీటిని కనుగొందుము. కెరూబులు కృపా సింహాసనమును కావలి కాయుచున్నవి.

65. పాప పరిహారము పొందిన వ్యక్తి తప్ప మరెవరును ఆ కరుణా పీఠమును సమీపించజాలరు. అదొక్కటే మార్గము. రక్తము ప్రోక్షింపబడును. అది కరుణా పీఠము. కాని ఆ రక్తము ప్రోక్షించబడిన తరువాత అది తీసివేయబడిన యెడల అది తీర్పు సింహాసనమగును.

66. దేవుని తీర్పులను ఎవరు తాళగలరు? మనము కృప కొరకు మాత్రమే చూడవలెను. తీర్పు కొరకు కాదు. ఆయన యొక్క నీతి. న్యాయములను మనము సమీపించజాలము. ఎందుకనగా ఆయన న్యాయవంతుడు. ఆయన తన మాటను నిలబెట్టుకొనును. తన మాటను ఆయన తప్పడు. "నీవు దానిని తిను దినమున నిశ్చయముగా మరణించెదవు" అని చెప్పెను. ఆయన న్యాయమును ఎవరు తాళ గలరు? నాకు ఆయన న్యాయ విమర్శలో నిలబడు ధైర్యము లేదు. ఆయన కృప కొరకే నేను మొరపెట్టెదను. దేవుని కృపయే నాకు కావలెను. కరుణా పీఠము మీద రక్తము ప్రోక్షించబడినది.

67. ఆలయమును శుద్ధీకరించు కాలము ఒకటి రానై యున్నది. ఆ కరుణా పీఠము మీద నుండి రక్తము తొలగిపోయిన వెంటనే తీర్పు ప్రారంభమగును.

68. ఇపుడు ఆ సమయమును మనము సమీపించుచున్నాము. ఈ కాలములో దానిని మనము ఎదుర్కొనుచున్నాము. పరిశుద్ధాలయమును పవిత్ర పరచెదరు. భూమి మీదికి తీర్పు రాబోవుచున్నది. చూచారా? రక్తము అక్కడున్నంత



119. పరిశుద్ధాత్మ కూడా ఆ విధంగానే యుండును. మనము వింతగాను, వేరుగాను, అందరికన్న మరేదోగాను కనబడుటకు ప్రయత్నించుట కాదు. భక్తిగల జీవితము జీవించండి. మీ ద్వారా దేవునిని జీవించనీయుడి. సువార్త కొరకు అదే మెరయును. చూచారా? మెరుపు లేదా ప్రకాశత. మెరిసేదంతా నాణ్యమని తలంచ రాదు. మెరిసే దానిని చూచి అందరూ ఆకర్షింపబడుదురు. కాని మెల్లగా ప్రకాశించునది చూడుడి. పరిపక్వతతో కూడిన తియ్యదనమున్నది – అదే పరిశుద్ధాత్మ.

120. ఇపుడు మనము పునరుద్ధానము కొరకు ఎదురు చూచుచున్నాము. మీకిపుడు అర్థమైనదా? అర్థమైన యెడల "ఆమేన్" చెప్పండి. సంచకరువునకు నేను భావము చెప్పాను. [జనులు "ఆమేన్" అనిరి – సంపా॥] మనము పైకి లేపబడి యున్నాము గనుక మరణములో నుండి జీవితము లోనికి దాటి యున్నాము. మనకు మనము లేవనెత్తబడుట కాదు గాని లోక సంగతులకు పైగా ఎత్తబడితిమి. మనము అందరినీ ప్రేమించుచున్నాము. దేవుడు మనము ప్రేమించుచున్నాడని మనకు తెలియును. మనము మన జీవితములను గమనించుకొనవలెను. పరిశుద్ధాత్మను చూడవలెను. మనము ఈ లోక విషయములను గూర్చి పట్టించుకొనము. చూచారా? మీరు లోకమును గాని, లోక సంగతులను గాని ప్రేమించినంత కాలము దేవుని యొక్క ప్రేమ మీలో యుండదు. చూచారా? కాని మీరు దానికంటె పైగా జీవించినపుడు మీ స్వాస్థ్యమును మీరెరుగుదురు. మీరు మీ సంపూర్ణ విమోచనను పొందు దారిలో ఉన్నారు.

121. మొదట మనము యేసును చూడవలెను. అంతవరకు అది రాదు. ఆయన వచ్చినపుడు మనము కూడా ఆయన వంటి శరీరమును పొందుదుము. ఆయన వలె తయారగుదుము. మంచిది.

122. ఇక్కడ మనము నశించిన దానిని ఒకదానిని చూచుచున్నాము. (ఎందుకనగా బైబిలు అలాగున చెప్పెను. ఈ గ్రంథములో అలాగున్నది) దానిని విమోచించెను. మనము ఎందుకు విమోచించబడితిమి. నశించిపోతిమి గనుకనే. నీవు విమోచించబడుటకు ముందు పోగొట్టుకొనబడుట జరుగవలెను. ఆ తరువాతనే విమోచన కలుగును. మనలన విమోచించునది ఒకటి కావలసి యున్నది. మనకు గల

113. మనము కట్టడమును సంఘమని తలంచుచుందుము. పై రూపమును చూచి ఇది చాలా అందముగా యున్నదని చెప్పుదుము. లోకము యొక్క సంగతులతో దానిని పోల్చి చూచెదము. వారి కంటె మంచి బాస్కెట్ బాల్ టీమ్ మనకున్నదనుకొందుము. మంచి భవనము మనకున్నదనుకొందుము. మనకు మంచి బంకో గేమ్ ఉన్నదనుకొందుము. ఇది, అది మనకున్నదని తలంచుచుందుము. లోకము యొక్క వైభవము మరియు మెరుపుతో దీని నెట్లు పోల్చగలము? సువార్త ఒక మెరుపు కాదు. అది ఒక ప్రకాశము. మెరుపు మరియు ప్రకాశము మధ్య తేడా యున్నది. చూచారా?

114. సభ్యులను మనము మార్చుకొంటూ వెళ్ళుచుందుము. దాని వలన ఏమి ప్రయోజనము? మెరిసేటట్లు మనము దానిని చేయుచున్నాము. చాలా పెద్ద కట్టడములు నిర్మించుచున్నాము. చాలా గొప్ప శిఖరములు కట్టుచున్నాము. మెతడిస్టు వారి కంటె గొప్ప దానిని, బాప్టిస్టు వారి కంటె గొప్ప దానిని మనము నిర్మించవలెనని కోరుచున్నాము. మనందరము కాతలిక్కు వారితో పోటీపడు చున్నాము. బంకో గేమ్స్, పార్టీలు, విందులు, వినోదములు మొదలగునవి ఏర్పరచు చున్నాము.

115. ఈ సంఘము లోకముతో ఎన్నడునూ పోటీ పడజాలదు. మసానిక్ లాడ్జితో మీ సంఘము ఎట్లు పోటీపడగలదు? వారి వినోదములకు ఎవరు సాటి రాగలరు? అది వారి పని. వారికి పోటీగా నీవేమీ చేయ ప్రయత్నించ వద్దు.

116. కాని వారికి లేనిది ఒకటి మనము కలిగి యున్నాము. మనకు యేసు ఉన్నాడు. వారికి అవసరమయితే వారే ఇచ్చటికి వచ్చెదరు. క్రీస్తులో నిలచి యుందుము. మనము యేసును కలిగియున్నాము. వారిచ్చటకు రానంత వరకు యేసును పొందజాలరు. మనమచ్చటకు వెళ్ళిన యెడల యేసును పోగొట్టుకొందుము.

117. మెరయుటకు ప్రయత్నించవద్దు. ప్రకాశించుము. నీకు నీవుగా ప్రకాశించజాలవు. నీ ద్వారా అది ప్రకాశించవలెను. చూచారా?

118. చిన్న మిణుగురు పురుగు తనంత తానుగా ప్రకాశించదు. దానిలో ప్రకాశించునది ఒకటి యున్నది. దాని లోపట ప్రకాశము కలిగించునది ఒకటి యున్నందున అది ప్రకాశించుచున్నది. అది ప్రకాశించక ఉండజాలదు.



కాలము దేవుడు భూమిని నాశనము చేయడు. రక్తము అక్కడునంత కాలము దేవుని ఎదుట పాపిగా ఎవరూ ఉండరు. అందరూ మంచివారే. ఎందుకనగా అందరి కొరకును అచ్చట ఒక పరిహార మున్నది. కాని నీవు ఆ పరిహారమును స్వీకరించుటలో విఫలమయినచో నీవు పాపి వగుదువు. నీవు ఆ కృపను దాటి పోయెదవు. ఆయన సన్నిధిలో నిలబడలేవు. నీకు నీవే తీర్పు తీర్చుకొందువు. కాని ఆలయము శుద్ధీకరింపబడు కాలము వచ్చుచున్నది. కరుణా పీఠము మీద నుండి రక్తము పోవును. అపుడు దేవుని ఉగ్రత భూమి మీదికి దిగును. దేవుడు మన పట్ల కృప చూపును గాక! ఆ దినము మనము దేవుని కృపను పొందని వారముగా ఉండ కుందుము గాక!

69. నేను ఆత్మ సంబంధముగా దీనిని అన్వయించగోరుచున్నాను. నా చేతితో దానిని గీయుదును. ఇశ్రాయేలీయులు దిగిన పాళెమునకు నాలుగు మూలలున్నవి. వారు మందసమును మధ్యలో యుంచిరి. గుడారమునకు నలు వైపుల ఇశ్రాయేలీయులలోని నాలుగు గోత్రముల వారుండిరి. మూడు నాలుగులు పన్నెండు. ప్రతి గోత్రమునకు ఒక ప్రధాని యున్నాడు.

70. అందులో ఒకడు రూబేను. అతడెప్పుడూ దక్షిణంగానే ఉండెడివాడు. అతడు ఆ గోత్ర ప్రధాని. ఎఫ్రాయీము పశ్చిమమున ఉండెను. అతనికి మూడు గోత్రములు సహకరించెను – ఎద్దు. తూర్పున యూదా ఉండెను. అది సింహము. ఉత్తరమున దాను ఉన్నాడు. అది పక్షిరాజు. ఇపుడు గమనించండి. వారిని మీరు గుర్తుంచుకొన్నారా? మీకు వారందరూ బాగా గుర్తుందురు. వారి పటములు గీసి [illegible]పించాము. పక్షిరాజు, ఎద్దు, మనిషి, సింహము.

71. ఇపుడు గమనించండి. యూదా తూర్పు ద్వారమును కావలి కాయు చున్నాడు. యూదా గోత్రము యొక్క సింహము క్రీస్తే. తూర్పు మేఘములలో నుండి అతడు దిగి వచ్చును. ఆ ద్వారము గుండా ప్రవేశించును. యూదా గోత్రపు తూర్పు ద్వారము నుండి ఆయన వచ్చును. యూదా గోత్రపు సింహము ఆయనే.

72. ఈ ఉదయము వర్తమానములో దానినే మనము చూచెదము. ఇంకా ఆయన యూదా గోత్రపు సింహముగాను, దావీదు యొక్క చిగురు గాను, వేరు

గాను యున్నాడు. దావీదు నిత్యరాజు. వెయ్యేండ్ల పరిపాలనలో దావీదు సింహాసనము మీద క్రీస్తు కూర్చొనును. ఆయన నిత్య రాజు. దావీదులో ఒక్క తప్పిదమునూ లేదు. హల్లెలూయా! దావీదు ఒక్కసారి కూడా తప్పిపోలేదు. ఆలాగున దేవుడు వాగ్దానము చేసెను. దావీదు ఒక్కసారి కూడా విఫలుడవలేదు.

73. ఈ రోజున ఆ యూదా న్యాయాధిపతులు ఎక్కడున్నారని మీరు ప్రశ్నించ వచ్చును.

74. ఆయన యొక్క సంతానమిదా యున్నది. శరీరరీత్యా క్రీస్తు ఆయన కుమారుడు. దావీదు ఎల్లపుడూ సింహాసనాసీనుడై యున్నాడని బైబిలు చెప్పు చున్నది. అది నిజము. క్రీస్తే ఆ యూదా గోత్రపు సింహము. అందులో నుండియే దావీదు వచ్చెను.

75. కరుణా పీఠమును కావలికాయు వారున్నట్లు మనము చూడగలము. వారు కరుణా పీఠమును కాయుచుండిరి. ఏదీ దానిని ముట్టజాలదు. గోత్రముల వారిని దాటితేతే గాని ఆ కరుణా పీఠము యొద్దకు ఎవరూ రాజాలరు. ఆ కరుణా పీఠమునకు హాని జరుగకుండా చూచుటకు ఇశ్రాయేలీయులున్నారు. వారు అందు కొరకు తమ ప్రాణములను కూడా అర్పించ సిద్ధమవుదురు. అది పాత నిబంధన క్రమమని మనకు తెలియును. దాని కొరకు ప్రతి ఇశ్రాయేలీయుడు తమ జీవితములను అర్పించుటకు ముందున్నారు.

76. క్రొత్త నిబంధన క్రమములో కూడా దానినే మనము చూచెదము. కరుణా పీఠమునకు కావలి వారున్నారు. ఓ! మీరు దానిని గ్రహించగలరనుకొను చున్నాను. కరుణా పీఠమునకు ఇంకా కావలి యున్నది. ఇంకా కావలి వారున్నారు. ఆ కావలి వారు మత్తయి, మార్కు, లూకా, యోహానులు, అపోస్తలుల కార్యముల గ్రంథమునకు కావలి కాయుచున్నవి. అపోస్తలుల మధ్య పరిశుద్ధాత్మ కార్యములు బయటపడినవి. అవి క్రొత్త నిబంధనలోని కార్యములు. మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలను వ్రాసిన వార కరుణా పీఠమును కావలికాయుచున్నవారే. ఈనాడు పరిశుద్ధాత్మను వారు చూపించుచున్నారు. మత్తయి, మార్కు, లూకా,



మనమొక స్వరమును విను చున్నాము. మనము ఎంతో ఎత్తుకు ఎదిగియున్నామని చెప్పబడినది. ఆమేన్. నా మాట గ్రహించారా? డాచ్ సోదరుడా, మన కొరకు బయానా చెల్లించబడినది. అదే సంచకరువు. ఒకపుడు మనము లోకపు సంగతులను ప్రేమించాము. ఒకపుడు మనం పాపము చేశాము. లోక కార్యముల యందు ఇష్టత చూపాము. దేవునిని లెక్క చేయలేదు. ఆయనకు దూరస్థులమై యుంటిమి. దేవుడు లేనివారముగా, క్రీస్తు లేని వారముగా, లోకములో యుంటిమి. ఇపుడు దేవుడు తన పరిశుద్ధాత్మను పంపి, దాని ద్వారా మనలను లేపెను. వీటన్నిటి నుండి దూరమైతిమి. ఇపుడు మనము సంచకరువును కలిగి యున్నాము. మనము మరణములో నుండి జీవము లోనికి దాటి యున్నామని ఎరుగుదుము. ఆమేన్.

110. ఇక్కడ నేను దీనిని చూపించుటకు ప్రయత్నించుచున్నాను. మామూలు పాపి ఈ అడుగున ఉండును. క్రైస్తవుడు ఇంత కంటె పై నున్నాడు. అతడు అన్నింటికీ పైన యుండును. అదే అతని యొక్క రక్షణ సంచకరువు.

111. దర్శనములను గూర్చి మీరు ఆలోచించండి. ఈ విషయములో దేవుడే నా తీర్పరి. నేను నా ఉద్దేశపూర్వకముగా ఏదీ చూడను. నేను చూచిన దానినే చెప్పెదను. ప్రజలు అట్టి సేవకు సిద్ధంగా లేరు. కావున దానిని మీరు చూడవద్దు. ఇటు వైపుకు చూడండి. నేను మరల ఎన్నడయినా ఈ పనిలోనికి వచ్చినచో సువార్తికునిగానే వచ్చెదను. కాని ఇటు చూడండి. ఈ పరలోక సంబంధమగు సంగతులను గమనించండి. ఈ పరిధులలో మీరు జీవించండి. మానవుని ఆలోచనలకు అతీతంగా మీరు వెళ్ళండి. వీటన్నిటిని దాటి పోయెదరు. దాని వలన మీరు మరో చోటికి వచ్చెదరు.

112. కాని ఇపుడు చూడండి. పరిశుద్ధాత్మ ద్వారా ఇపుడు మనకు మన స్వాస్థ్యము యొక్క సంచకరువు దొరికి యున్నది. ఎందుకనగా మనము లోక సంగతులకు పైగా లేపబడియున్నాము. మనము లోకముతో పరుగిడుచున్ననూ, లోకము కంటె ఎత్తున జీవించుచున్నాము. ఓ నెవిల్ సోదరుడా, దేవుడు కృప చూపి సజీవ దేవుని యొక్క సంఘమునకు ఇది దయచేయును గాక!

దేవుని యొక్క రుజువు మనలో జీవించుచున్నది. దేవుడు మనతో కూడా ఉన్నాడను రుజువు కలిగి యున్నాము. దేవుడు మనలను విడిచిపెట్టలేదను రుజువు మనము కలిగి యున్నాము. మనము ఆయన వారము, ఆయన మనవాడు. ఎందుకనగా ఇపుడు మనము దేవుని యొక్క పరిశుద్ధాత్మకు నివాసముగా యున్నాము. (మన శరీరములు) అబ్బా, తండ్రీ అని మొరపెట్టుచున్నాము. దానిని దూరము చేయునది మరేదియూ లేదు. మనము క్రీస్తులో లంగరు వేయబడితిమి.

106. చెట్లకు అది లేదు. ప్రకృతికి అది లేదు. అయినా గాని మనము వాటితో కూడా మూలుగుచున్నాము. ఎందుకనగా దత్త పుత్రత్వమును ఇంకా పూర్తిగా మనము పొందుకొనలేదు. అయితే దాని యొక్క సంచకరువు మనకున్నది. పరిశుద్ధాత్మను మనము పొంది యున్నాము. అది మన సంపూర్ణ దత్తత మరియు పూర్తి రక్షణ యొక్క సంచకరువుగా యున్నది. ఓ! ఎంత బాగున్నది! అది నాకు ఇష్టము.

107. ఇపుడు మన సంచకరువు మనకున్నది. పూర్ణ దత్తత కొరకు మన ఆత్మలు మూలుగుచున్నది. లోకము యొక్క సంగతుల నుండి మనము విమోచన పొంది దేవుని యొక్క కుమారులముగా, కుమార్తెలముగా యున్నాము. ఎటువంటి ప్రజలముగా మనముండవలెను? దానిని గూర్చి ఆలోచన చేయండి!

108. సంపూర్ణ దత్తత కొరకు మనము ఎదురుచూచుచున్నాము. ఎపుడిది జరుగును? మొదటి పునరుద్ధానములో, అపుడు మన శరీరములు మారిపోవును. ఈలాగున ఉండవు. ఆయన యొక్క మహిమ శరీరమును పోలిన శరీరమును కలిగి యుందుము. ఏలయనగా ఆయనను ఉన్న రీతిగా చూచెదము. మనము ఆయన వలె యుందుము. ఆయన ప్రత్యక్షమైనపుడు మనమును ఆయన పోలికలో ప్రత్యక్షమగుదుము. ఆయన వంటి శరీరమును మనము కలిగి యుందుము. అది మహిమాన్విత శరీరము. సమస్త శోధనలు, పోరాటములు, జీవిత శ్రమలు తొలగి పోవును. ఆ చిన్న పొగమంచు విడిపోవును. మరెన్నడును అది రాదు.

109. ఈ భూ సంబంధమగు ఆలయములలో ఇపుడు మనము మూలుగు చున్నాము. సంపూర్ణ రక్షణ కొరకు ఎదురుచూచుచున్నాము. మంటి ఆలయములలో



యోహాను సువార్తలలోని ప్రతి లేఖనము ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నిజ సువార్తను, పరిశుద్ధాత్మ యొక్క కార్యమును బలపరచును.

77. దానిని మనము దాటిపోయిన యెడల ఇక మనమెట్టి వారమో చెప్పనక్కర లేదు. నిజమయిన వర్తమానమును పరిశుద్ధాత్మ బలపరచును. అపొస్తలుల కార్యములు 2:38 లో మనము ఇట్లు చూచెదము, "మారు మనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము యేసు క్రీస్తు నామములో బాప్తిస్మము పొందవలెను."

78. ఈనాడు వారు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ యొక్క నామమును ఉపయోగించి బాప్తిస్మమిచ్చుచున్నారు. అందుకు లేఖనాధారము లేదు. దానికి వెనుక గాథ లేదు. దానిని కావలికాయునది ఏమీ లేదు. మత్తయి దానిని చెప్పెనన వచ్చును. దానికి మత్తయి కావలి కాసెనందురు. మత్తయి 28 చూడ మందురు. 1:18 లో ఇట్లు చెప్పెను :

యేసు క్రీస్తు జన్మవిధమెట్లనగా ఆయన తల్లియైన మరియ యోసేపుకు ప్రధానము చేయబడిన తరువాత, వారేకము కాక మునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను.

ఆమె భర్తయైన యోసేపు నీతిమంతుడై యుండి ఆమెను అవమానపరచ నొల్లక రహస్యముగా ఆమెను విడనాడ నుద్దేశించెను.

అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుచుండగా ప్రభువు దూత స్వప్న మందు అతనికి ప్రత్యక్షమై – దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము. ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది.

79. పరిశుద్ధాత్మ మరియు తండ్రియగు దేవుడు ఒకే వ్యక్తి కావలెను లేదా ఆయనకు ఇద్దరు తండ్రులున్నారా? చూచారా? మీరు గమనించండి.

ఆమె యొక కుమారుని కనును. తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.

80. దేవుడు మనకు తోడై యుండును గనుక ఆయన ఇమ్మానుయేలనబడెను. ఆయనే దేవుడు. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మకు ఒకే పేరున్నది. (యేసు క్రీస్తు) తప్పు చేయకుండా ఆ గవినిని కావలికాయును.

81. కొద్ది రోజుల క్రితం చికాగోలో జరిగిన సంగతి చెప్పెదను. చికాగో సేవకుల సమాఖ్య ముందు జరిగెను. పరిశుద్ధాత్మ నన్ను రాత్రి యందు లేపి ఇట్లనెను, "కిటికీ ప్రక్క నిలబడు." సేవకుల గుంపు వారు నీకు అల్పాహారము ఇవ్వబోవు చున్నారు గాని నీవు జాగ్రత్తగా ఉండవలెను. ఎందుకనగా వారు దీనిని గూర్చి నీతో వాదించుదురని ఆయన చెప్పెను.

82. ప్రభువా, నీకు వందనములని చెప్పాను. అదెక్కడ జరుగునో ఆయన నాకు చూపించెను.

83. నేను వెళ్ళి కొందరు సేవకులకు ఇది చెప్పాను. సహోదరులు కారల్ సన్. టామీ హిక్స్‌లకు చెప్పాను. మీరు ముందు సిద్ధపరచిన స్థలములో కాక మరోచోట ఇది జరుగునని చెప్పాను. డాక్టర్ మియాడ్ ఎట్లు కూర్చొని యుండునో చెప్పాను. ఒక వర్ణ సోదరుడు ఎట్లు వచ్చునో, ఏ విధముగా కూర్చొనునో అంతయూ చెప్పాను.

84. నీవెందుకు ఆ గందంగోళము లోనికి వెళ్ళుచున్నావని నా కుమారుడు ప్రశ్నించెను.

85. నేను వాదమునకు వెళ్ళుట లేదు గాని పరిశుద్ధాత్మ అభిషేకముతో వెళ్ళుచున్నానని చెప్పాను. దేవుని వాక్యము ఆ కరుణా పీఠమును కాయుచున్నది. ఆయనక్కడుండును.

86. మేమచ్చటికి వెళ్ళాము. వారు అసలు నన్ను ఏదయినా అడిగే తరుణము రాక ముందే పరిశుద్ధాత్మ నాతో, ఇదే నీవు చెప్పవలసిన సమయమనెను.

87. అంతట వారితో ఇట్లన్నాను, "మీరిక్కడ ఎందుకున్నారో నాకు తెలియును. సహో॥ హిక్స్ మరియు సహో॥ కార్ల్‌సన్ ఈ క్రైస్తవ సమాఖ్యకు అధిపతులు. నిన్న గాక మొన్న పరిశుద్ధాత్మ నాకు అక్షరాలా ఈలాగు చెప్పలేదా? మీకు



ఇంకా ముందు చాలా రానున్నదని అర్థము. దాని యొక్క సంచకరువును మాత్రమే ఇపుడు మనము కలిగి యున్నాము. సంచకరువనగా బయానా చెల్లించుట. (ఎంత చక్కగా ఉన్నది!) బయానా వలన అది నిలబడి యుండును. దానికి భద్రత యుండును. అది లంగరు వేయబడును. ఎవరూ దానిని తాక జాలరు. అది మన దత్తతకు సంచకరువు. ఆమేన్. ఇపుడు పరిశుద్ధాత్మయే మనకు దేవుని యొక్క సంచకరువుగా హృదయములలో నిలచి యున్నది. (ముద్రించబడెను) దత్త పుత్రులు ఎదురు చూచుచున్నారు. వారు దేవుని కుమారులు మరియు కుమార్తెలు!

103. వెంటనే మరియొక లేఖనమును మనము తీయుదము. దీనిని ఇక్కడ వ్రాసి యుంచాను. రోమా 8:22. అది చక్కగా యున్నది. నిన్న చదివాను. వాటిలో కొన్ని లేఖనములను ఇక్కడ వ్రాసి యుంచాను.

సృష్టి యావత్తు ఇది వరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవ వేదన పడుచున్నదని యెరుగుదుము.

అంతేకాదు. ఆత్మ యొక్క ప్రథమ ఫలములనొందిన మనము కూడా స్వీకృత పుత్రత్వము కొరకు అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచూ మనలో మనము మూలుగుచున్నాము.

104. ఓ! మీరు దానిని చూచారా? సృష్టి యావత్తు మూలుగు చున్నది అని పౌలు చెప్పెను. సమస్తము మూలుగుచున్నది. ఆ చెట్లు ఏ విధంగా పోరాడు చున్నవో చూడండి. ఆ పూలు బ్రదుకుట కొరకు ఎట్లు సతమతమవుచున్నవో చూడండి. మంచు వాటిని ముక్కలు చేయుచున్నది. దేవునికి మహిమ గీతములు పాడు కొమ్మలు ఆ చెట్టు మీద ఎట్లు శ్రమపడుచున్నవో చూడండి. చూచారా? సర్వసృష్టి, ప్రతి జంతువు, ప్రతి పక్షి, తన శత్రువు నుండి పారిపోవుటకు త్వరపడుచూ మూలుగుచున్నవి. దూరంగా పోవలెనని కోరుచున్నవి. మనము కూడా వాటితో పాటు మూలుగుచూ, మన శరీర విమోచన కొరకు ఎదురు చూచుచున్నామని పౌలు చెప్పెను.

105. ఎన్నో సంవత్సరముల నుండి అవి ఎదురు చూచుచున్నవి. మన స్వాస్థ్యమునకు సంచకరువు ఇపుడు దొరికి యున్నది. మనమేమి కలిగి యున్నాము?

99. మీరు విశ్వాసముంచిన తరువాత ఓ నా బాప్టిస్టు సోదరుడా, అది కాదని ఎట్లనగలవు? నమ్మినపుడే బాప్తిస్మము పొందితినని నీవు చెప్పుచున్నావు గదా? నమ్మిన తరువాతనే నీవు వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మతో ముద్రింపబడెదవు. గ్రహించుము.

దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు.

100. దేవుడు సమాప్తము చేసిన దానిని ముద్ర చూపించుచున్నదని మనము గ్రహించాము. అది ముందే స్థిరపరచబడినది. అది నుండియే ప్రతి విశ్వాసిని దేవుడు వాగ్దానముతో ముద్రించెను. ఎందుకనగా జగత్తు పునాది వేయబడక ముందే మనలను ఆయన దత్త పుత్రులనుగా నిర్ణయించెను. ప్రపంచము అప్పటికి ఇంకా ప్రారంభము కాలేదు. అది మనకెంతో గొప్ప నిరీక్షణనిచ్చును. నిలకడగాను, నిశ్చలముగాను మన ఆత్మను లంగరు వేయగలము. మన ఆత్మ ఆటుపోటులకు గురి కాదు. క్రీస్తులో లంగరు వేయబడును. అది నిశ్చయమగు నిరీక్షణ. మనలను యేసు క్రీస్తు ద్వారా దత్త పుత్రులనుగా జగత్తు పునాది వేయబడక మునుపే ముందుగా నిర్ణయించెను. ఓ! అద్భుతము! దేవుడు ముగించిన ఈ కార్యమంటే నాకు చాలా ఇష్టము.

101. మీకు మరియొక లేఖనము చూపించెదను. ఆయన ఎవరిని ముందుగా ఎరిగెనో వారిని పిలచెను. ఆయన ఎవరిని పిలచెనో వారిని నీతిమంతులనుగా తీర్చెను. ఎవరిని నీతిమంతులనుగా తీర్చెనో వారిని మహిమపరచెను. ఆదిలోనే దేవుడు తన యొక్క అనంతమగు మనస్సులో తన సంఘమును ముందుగా చూచి దానిని ముందుగా నిర్ణయించెను. యేసు క్రీస్తు ద్వారా దత్త పుత్రులనుగా చేసెను. కాలాంత మందు ఆయన వారికి నిత్య జీవమిచ్చును. ఎంత చక్కని సంగతి! నెవిల్ సోదరుడా, ఇది నాకు ఎంతో బాగున్నది. యేసు రక్తము ద్వారా దత్తత.

102. ఇంకా ముందుకు గమనించుదము. మనము గొర్రెపిల్లతో కూడా.. ముందుగా నిర్ణయింపబడితిమి. పరిశుద్ధాత్మయే మన ముద్ర. సంచకరువు అనగా



ఆ చోటు దొరకదు. వేరొక చోట సమావేశమగుదురని చెప్పాను. ఆ ఉదయము నేను ఎవరెవరు ఎక్కడెక్కడ కూర్చుందురని చెప్పానో అలాగే కూర్చొని యున్నారు. యేసు క్రీస్తు నామములో బాప్తిస్మము గూర్చి మీరు నాతో వాదించవలెనని వచ్చారు.''

88. పరిశుద్ధాత్మ దేవుని వాక్యమును తీసికొని దానిని బయలుపరచి, దానికి అర్థము చెప్పును. అది ఒక త్రిత్వవాదుల గుంపు. వారందరూ ఆ బల్ల క్రింద నుండి ఒకరితో ఒకరు కరచాలనము చేయుచుండిరి. వారి బుగ్గల మీద నుండి కన్నీరు కారుచుండెను. యేసు క్రీస్తు నామములో బాప్తిస్మము పొందుటకు డెబ్బది, రెండు మంది అచ్చటకు వచ్చిరి.

89. కరుణా పీఠమునకు కావలి వారున్నారు. పరిశుద్ధాత్మ కరుణా పీఠమును కావలి కాయుచున్నది. మనము ఖచ్చితంగా చెప్పవలెను. అక్కడ గొప్ప బోధకులు కూర్చొని యున్నారు. మత్తయి మార్కు, లూకా, యోహానులు క్రొత్త నిబంధనకు కావలివారుగా ఉన్నారు. వారందులోని ప్రతి కార్యమును బలపరచు చున్నారు.

90. ఈ ఉదయ కాలపు వర్తమాన మొదటి భాగములో అదే నేను చెప్పాను. సువార్తను సంరక్షించు వారున్నారు. చూచారా? సువార్తను ఏది కావలికాయునో, చూడండి. దానిని అచ్చటనే యుంచండి.

91. పాత నిబంధనలో వారు కరుణా పీఠమును కావలికాయుట చూచాము. మత్తయి, మార్కు, లూకా, యోహాను మొదలగు వారు. కరుణా పీఠమును సంరక్షించుటకు యూదా గోత్రపు సింహము తన ప్రాణమును కూడా పెట్టినది. ఆయన యొక్క స్వరక్తము ప్రోక్షించబడినది. ఈ దినము ఆయన మహా జయశాలిగా అక్కడ నిలబడి యున్నాడు. ఒక దినమున ఆయన తూర్పు నుండి దిగి వచ్చును. మనమాయనను చూతుము.

92. మనము త్వరపడుదము. ఎందుకనగా బాప్తిస్మపు కార్యక్రమమున్నది. ఈ ఏడు ముద్రల గ్రంథము ఏమిటి? ఎంతో గొప్పది! దానిని గూర్చి ఎట్లు చెప్పబడినదో మీరు గమనించారా? ఆ గ్రంథమునకు వెనుక ఏడు ముద్రలున్నవి. ఇపుడు దేవుడు

మనకు సహాయము చేసి ధైర్యము ననుగ్రహించు గాక? దానిని నేడో, రేపో మీకు నేను తెలియజేయుదును. చూడండి. ఇది వాక్యములో వ్రాయబడలేదు. వాక్యము యొక్క వెనుక ముద్రించబడినది. ఆ గ్రంథము ఈ ఏడు ముద్రల ద్వారా ముద్రించబడినది. ప్రకటన గ్రంథం మొత్తంలో అది అతి గొప్ప అధ్యాయములలో ఒక్కటిగా యున్నది. చూడండి :

మరియు లోపటను వెలపటను వ్రాత కలిగి ఏడు ముద్రలు గట్టిగా వేసియున్న ఒక గ్రంథము సింహాసనము నందు ఆసీనుడై యుండు వాని కుడి చేత చూచితిని. (ఈ ఉదయము దానిని మనం చదివాము. ఏడు ముద్రలతో అది ముద్రించబడినది. అవి దేవుని మర్మములు)

93. అది ఏమిటి? ఇపుడు గమనించండి. ముగించబడిన ఒక పనిని ముద్ర చూపించును. దానిని పరీక్షించి, నిరూపించి ఆ తరువాత ముద్రించుదురు. మనకు మన రక్షణ సంచకరువు ఇయ్యబడినది. పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడినాము. అదే మన రక్షణ యొక్క సంచకరువు.

94. ఒక్క నిమిషం వెనక్కు వెళ్ళుదం. ఇక్కడ ఒక లేఖనమున్నది. నేను చాలా వ్రాసి యుంచాను. కాని వాటినన్నింటినీ చెప్పే సమయం లేదు. కాని ఒక క్షణం ఎఫెసీ పత్రిక చూద్దాం. ఎఫెసీ 1 అధ్యాయము చూద్దాం. మీరు నిజ భావమును గ్రహించగలరు.

దేవుని చిత్తము వలన క్రీస్తు యేసు అపోస్తలుడైన పౌలు ఎఫెసులో నున్న పరిశుద్ధులును . . .

95. గుర్తుంచుకొనండి. ఎఫెసులో ఉన్న వారిని ఉద్దేశించి ఇది వ్రాసెను. ఎఫెసులో ఉన్నవారు క్రీస్తుకు నమ్మకస్థులు. పౌలు వారికి బోధించి వారిని పెంచెను. సువార్తతో వారిని పోషించెను.

ఎఫెసులో నున్న పరిశుద్ధులును, విశ్వాసులును . . . (అనగా వారు ముందే క్రీస్తులో యుండిరి)



96. మనమెట్లు క్రీస్తు లోనికి వెళ్ళగలము? "ఒకే ఆత్మ ద్వారా మనమందరము ఒకే శరీరము లోనికి బాప్తిస్మము పొంది యున్నాము" అదే క్రీస్తు శరీరము.

మన తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసు క్రీస్తు నుండియు మీకు కృపయు సమాధానమును కలుగును గాక!

మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడు గాక! ఆయన క్రీస్తు నందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను.

97. ఇపుడు దానిని గూర్చి ఆలోచించుడి. సమస్త పరలోక కృపతోను, ఆశీర్వచనముతోను మనలను ఆయన దీవించెను. క్రీస్తు యేసు నందు మనము సమకూడి యున్నాము. (విశ్వాసులముగా ఏర్పరచబడిన సంఘముగా, బయటకు పిలువబడిన వారిమిగా ప్రత్యేకించబడినాము) ఆయన తన పరిశుద్ధాత్మ ద్వారా మనలను ముద్రించెను. మన కొరకు భవిష్యత్తులో దాచి యుంచిన సంగతులన్నింటినీ ఇపుడాయన బయలుపరచుచున్నాడు. మనము ఏడు ముద్రలను చూద్దాం.

ఎట్లనగా తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగా తన కోసరము నిర్ణయించుకొని మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే ఏర్పరచుకొనెను.

98. ఎంత అందమగు ఆలోచన! ఒక్క నిమిషము చదువుదము. ముఖ్యంగా 12, 13, 14 వచనములు చదువుదము.

మనవయి తన మహిమకు కీర్తి కలుగ చేయవలెనని దేవుడు తన చిత్త ప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా నిర్ణయించి ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను.

మీరును సత్య వాక్యమును అనగా మీ రక్షణ సువార్తను విని క్రీస్తు నందు విశ్వాసముంచి వాగ్దానము చేయబడిన ఆత్మ చేత ముద్రింపబడితిరి.